
News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :329 | ఖమ్మం | శుక్రవారం జనవరి 9, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## బల్దియాలపై
# జెండా ఎగరేద్దాం

### రాబోయే ఎనిమిదేండ్లూ మనదే అధికారం

- 2023లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాం
- పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎసు బొందపెట్టాం
- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ లోనూ ఓడించాం
- పంచాయతీల్లో మనం పూర్తి పట్టు సాధించాం
- స్థానిక సంస్థల్లో పట్టు ఉంటేనే అభివృద్ధి చేయగలం
- గాంధీభవన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**9 జిల్లాలో సీఎం సభలు**

హైదరాబాద్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై 9 జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్న ట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఫిబ్రవరిర 3న మహబూబ్ నగర్ తో సభలు ప్రారంభిం చి 9వ తేదీన ముగిద్దామని చెప్పారు. సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అప్పగిస్తున్నట్టుతెలిపారు. ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరా జన్, పీసీసీ చీఫ్, డిప్యూటీ సీఎం లకు పర్యవేక్షణ బాధ్యత అప్పగిస్తున్నట్టు సీఎం తెలిపారు. ములుగులో నిర్వహించనున్న సభకు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానిస్తామని తెలిపారు. మండల కేంద్రాల్లో విస్తృతంగా నిరసన సభలు చేపట్టాలని, తాను ఒక మండలం బాధ్యత తీసుకుంటానని సీఎం అన్నారు



## మాది నార్కో టెర్రరిజం కాదు.. అమెరికాదే ఇంధన దురాశ:

### వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగ్జ్

వెనిజులా ఆయిల్ నిల్వలపై తాము ఆధిపత్యం సాధించామని.. తమ నియంత్రణలోనే చమురు నిల్వల ఎగుమతులు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన మరుక్షణమే.. ఆయనపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్. అమెరికాది ఇంధన దురాశ అని.. దురాశతోనే ఇందంతా చేస్తున్నారని మండిపడ్డారు. వెనిజుల ప్రసిడెంట్ నికోలస్ మదురోను మాదకద్రవ్యాల అక్రమ రవాణా,మానవ హక్కుల ఉల్లంఘనల పేరున అదుపులోకి తీసుకున్నారని.. అవన్నీ తప్పుడు ఆరోపణలకింద కొట్టిపారేశారు వెనిజులా పార్లమెంటును ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. మేము నిజంగా ఒక శక్తి కేంద్రం. మా దగ్గర అపారమైన ఇంధన నిల్వలున్నాయి. ఇది మాకు అనేక

వివరాలు 2లో..

## త్వరలోనే తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ..

### సీఎం రేవంత్ విజన్‌పై హిమాచల్ మంత్రి ప్రశంసలు



- రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో తీసుకువస్తున్న సంస్కరణలను వివరించిన ముఖ్యమంత్రి
- జాతీయ విద్యా విధానం తరహాలో తెలంగాణ విద్యా విధానం తీసుకు రానున్నట్లు వెల్లడి
- మల్లేపల్లి ఐటీసీని సందర్శించాలని హిమాచల్ మంత్రికి రేవంత్ రెడ్డి సూచన

జాతీయ విద్యా విధానం తరహాలోనే తెలంగాణలోనూ త్వరలోనే ప్రత్యేక విద్యా విధానం తీసుకురాబోతున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. విద్యా విధానం కోసం ఇప్పటికే ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించామని, త్వరలోనే ఆ పాలసీని అమలులోకి తీసుకొస్తామని చెప్పారు .సచివాలయంలో సీఎం రేవంత్ ను హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ విద్యా వ్యవస్థలో తీసుకువస్తున్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వివరాలను హిమాచల్ ప్రదేశ్ మంత్రికి వివరించారు సీఎం రేవంత్. ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనుగుణంగా ప్రీ ప్రైమరీ విద్యను అందించే విధానాన్ని అమలు చేస్తామని సీఎం రేవంత్ చెప్పారు. గ్రామీణ

వివరాలు 2లో..



## కుక్కలు వద్దు .. పిల్లులు పెంచండి..

### ఎలుకల నియంత్రణలో అవే కీలకం: సుప్రీం కోర్టు

ఢిల్లీ: వీధి కుక్కల కేసు కీలక మలుపు తిరిగింది. "కుక్కలు వద్దు... పిల్లులను పెంచండి" అంటూ సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ఎన్వీ అంజారి యాలతో కూడిన బెంచ్ ఈ కేసును విచారిం చింది. వీధుల్లోని అన్ని కుక్కలను తరలించ మని తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని చెప్పింది. కేవలం సంస్థలు, కార్యాలయాల నుంచి మాత్రమే తరలించమన్నామని కోర్టు స్పష్టం

వివరాలు 2లో..

## తెలంగాణలో IDTR ఏర్పాటు చేయండి

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి పొన్నం విజ్ఞప్తి



న్యూఢిల్లీ లోని భారత్ మండపంలో నిర్వహించిన మంత్రుల సమావేశం, ట్రాన్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా తెలంగాణలో డ్రైవింగ్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (IDTR) ఏర్పాటు చేయడానికి మద్దతు ఇవ్వాల్సిందిగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు ముఖ్యమైన రవాణా అంశాలపై వివరమైన ప్రతినిధి పత్రాన్ని (Representation) సమర్పించారు.

వివరాలు 2లో..

## మేడారం జాతరకు రండి..

### ఫామ్ హౌస్ లో కేసీఆర్ కు మంత్రుల ఆహ్వానం



- మేడారం జాతరకు ఆహ్వానం పలికేందుకు ఎర్రవెల్లికి చేరుకున్న మంత్రులు
- "బాగున్నారా అమ్మా" అని పలకరించిన కేసీఆర్
- మంత్రులకు అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో కేసీఆర్ సత్కారం

సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మాజీ సీఎం కేసీఆర్ తో మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ భేటీ అయ్యారు. జనవరి 28 నుంచి మేడారంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సమ్మక సారక్క జాతరకు రావాలని కేసీఆర్ ను ప్రత్యేకంగా ఆహ్వానించారు మంత్రులు .అనంతరం ఫామ్ హౌస్ బయట మీడియాతో మాట్లాడిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ..మేడారం జాతరకు తమ ఆహ్వానాన్ని కేసీఆర్ స్వీకరించినట్లు చెప్పారు. కేసీఆర్ మేడారం వచ్చి అమ్మలను దర్శించుకుంటారని మంత్రులు చెప్పారు. అన్ని పార్టీ ఫ్లోర్ లీడర్లను మేడారం జాతరకు ఆహ్వానించినట్లు చెప్పారు . కేసీఆర్ తమకు చీరలు పెట్టడం సంతోషంగా ఉందన్నారు. జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు మేడారం జాతర జరగనుంది.

వివరాలు 2లో..



## పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతుంటే..

### నోరు మెదపని సన్నాసి కేసీఆర్

- వాటికి అడ్డు చెప్పవద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది: బండి సంజయ్
- కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని ఆరోపణ
- పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారన్న బండి సంజయ్
- అప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోలేదని విమర్శ

బీఆర్ఎస్ నేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పై తీవ్ర విమర్శలు చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్.పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు సామర్థ్యం పెంచుతుంటే కేసీఆర్ నోరు మెదపలేదని అన్నారు. తెలంగాణ వచ్చాక పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 4.3 టీఎంసీల నుండి ఏకంగా 13.7 టీఎంసీలకు పెంచినా నోరు మెదపని సన్నాసి కేసీఆర్ అని అన్నారు. ప్రజలను డైవర్టు చేసేందుకే కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం ప్రాజెక్టును కట్టారన్నారు. ప్రాజెక్టు నిర్మాణంతో భారీ దోపిడీ కి స్కెచ్ వేశాడని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంవల్ల క్రిష్ణా నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందంటూ

వివరాలు 2లో..

## రష్యా నుంచి చమురు కొంటే

# 500% సుంకం

- బిల్లు ప్రవేశపెట్టడానికి ట్రంప్ గ్రీన్ సిగ్నల్
- వచ్చే వారమే ఓటింగ్‌కు అవకాశం..
- బిల్లును ప్రతిపాదించిన సెనేటర్ గ్రాహం
- భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం
- కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు




న్యూయార్క్, వాషింగ్టన్: రష్యా నుంచి చమురు కొనే దేశాలపై మరింత కక్ష సాధించేందుకు అమెరికా సిద్ధమైంది. ఆ దేశాలపై 500 శాతం సుంకాలు విధించే బిల్లును తేవడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ బిల్లు చట్టసభల్లో ఆమోదం పొందితే భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై

వివరాలు 2లో..

## మమతా బెనర్జీ VS ఈడీ

### ఐ-ప్యాక్ ఆఫీసు పై ఈడీ దాడులు.. కోల్‌కతాలో ముదురుతున్న పొలిటికల్ హీట్..



మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ ఐ-ప్యాక్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) బుధవారం దాడులు నిర్వహించడంతో కోల్‌కతాలో హై డ్రామా బయటపడింది. సెంట్రల్ కోల్‌కతాలోని సీనియర్ ఐ-ప్యాక్ కార్యకర్త ప్రతీక్ జైన్ ఇంట్లో సహా సాల్ట్ లేక్‌లోని సెక్టార్ ఎలోని గోద్రేజ్ వాటర్‌సైడ్ భవనంలో సంస్థ కార్యాలయంలో ఈడీ ఈ సోదాలు నిర్వహించింది. దాడుల వార్త వ్యాపించడంతో

వివరాలు 2లో..

# పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతుంటే..

- మొదటి పేజి తరువాయి

కేంద్రం అనేకసార్లు హెచ్చరించిందని అన్నారు. ఎన్నిసార్లు నిలదీసినా మమ్మల్ని పిట్టకథలు చెబుతూ కేసీఆర్ హేళన చేశారన్నారు. నీళ్ల విషయంలో పాలకుల తప్పిదాలను సరిదిద్దేందుకు కేంద్రం అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లను ఏర్పాటు చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి దోపిడీకి స్కెచ్ వేసింది కేసీఆర్ అని బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ వేల కోట్లు దోచుకున్నాడని విమర్శించారు. రూ.30వేల కోట్ల ప్రాజెక్టును లక్ష కోట్లకు పెంచి దోచుకున్న దోపిడీ దొంగ కేసీఆర్ అని అన్నారు.

కేసీఆర్ పాలనలో ఏపీలో అక్రమ ప్రాజెక్టులకు పునాది పడిందన్నారు. ఏపీ ప్రభుత్వం అక్రమంగా సంగమేశ్వర ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించింది నిజం కాదా? అని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై పత్రికల్లో, టీవీల్లో పెద్ద ఎత్తున వార్తలు వచ్చినా కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. ఒప్పందానికి మించి 38 టీఎంసీల నీళ్లను ఏపీ ప్రభుత్వం అదనంగా వాడుకుందని మొత్తుకున్నా కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితమయ్యారని దుయ్యబట్టారు.

అప్పటి ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డితో ప్రగతి భవన్ లో మీటింగ్ పెట్టుకుని 'బేసిన్లు లేవ్... బేషజాల్లేవ్' అని మాట్లాడింది నిజం కాదా? అని ప్రశ్నించారు. నాటి మంత్రి రోజా గులాబీ రేకులతో స్వాగతం పలికితే వెళ్లి రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని కేసీఆర్ చెప్పింది నిజం కాదా..నీళ్ల విషయంలో కేసీఆర్ తెలంగాణ విలన్ గా మారారని ఆరోపించారు.

# త్వరలోనే తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ..

- మొదటి పేజి తరువాయి

ప్రాంతాల్లో ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ ప్రారంభించడమే కాకుండా పిల్లలను పాఠశాలలకు తీసుకెళ్లడానికి రవాణా సౌకర్యం కల్పించే ఆలోచన కూడా చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్న వివరాలను, అలాగే ప్రతి నియోజకవర్గంలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఒకేచోట మినీ యూనివర్సిటీ స్థాయిలో ఈ స్కూల్స్‌ను నిర్మిస్తున్నట్టు సీఎం చెప్పారు.

ఏటీసీగా మార్చిన మల్లేపల్లి (ఐటీఐ)ని సందర్శించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ హిమాచల్‌ప్రదేశ్ మంత్రికి సూచించారు. రాష్ట్రంలో నెలకొల్పుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపైన ఆసక్తి చూపించిన హిమాచల్ ప్రదేశ్ మంత్రి అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను అందించాలని కోరారు. ప్రభుత్వ రంగంలో విద్యా వ్యవస్థను పటిష్టపరచాలన్న సీఎం రేవంత్ విజన్‌ను రోహిత్ ఠాకూర్ అభినందించారు.

# మేడారం జాతరకు రండి..

- మొదటి పేజి తరువాయి

మొదటి రోజైన జనవరి 28 బుధవారం రోజున కన్నెపల్లి నుంచి సారలమ్మ, కొండాయి నుంచి గోవిందరాజులు, పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు మేడారంలోని గద్దెలపైకి చేరుకోనున్నారు. 29న చిలుకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. 30న భక్తులు మొక్కులు సమర్పించనున్నారు. 31న సాయంత్రం 6 గంటలకు అమ్మవార్లను తిరిగి వనప్రవేశం చేయడంతో మహా జాతర ముగియనున్నది.

మహాజాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేకంగా 3,495 ఆర్టీసీ బస్సులు నడుపుతోంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని, మెరుగైన రవాణా సేవలు అందించేందుకు సిద్ధమవుతోంది. గత జాతరలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రవాణా సౌకర్యం, బస్సుల ఏర్పాటు విషయంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నారు. తాడ్వాయి నుంచి మేడారం చేరుకునే అటవీ మార్గం మధ్యలో సెల్‌ఫోన్ సిగ్నల్ సమస్య ఉండటంతో కమ్యూనికేషన్ కోసం ప్రతి కిలోమీటర్‌కు ఓ పోలీస్ టీంను ఏర్పాటు చేస్తున్నారు.

# బల్దియాలపై జెండా ఎగరేద్దాం..

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుదామని, బల్దియాల్లో పట్టు సాధించి తీరుదామని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గాంధీ భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గి చూపించామని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బొంద పెట్టి గుండు సున్నకు తీసుకువెళ్లామని అన్నారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ను ఓడించామని చెప్పారు. పంచాయతీల్లో మనం పూర్తి స్థాయిలో పట్టు సాధించామని అన్నారు. రాష్ట్రంలో రాబోయే మరో 8 ఏళ్లు మనమే అధికారంలో ఉండబోతున్నామని అందువల్ల స్థానిక సంస్థలలో మన పట్టు ఉంటేనే అభివృద్ధి చేస్తామన్నారు. రెండేండ్లలో ఒక్క ఎమ్మెల్యే రాలేదు తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యే కూడా తన వద్దకు ప్రజా సమస్యల కోసం రాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వాళ్లకు రాజకీయ పదవులు కావాలే తప్ప ప్రజా సమస్యలపై పట్టింపు లేదని విమర్శించారు..

# మమతా బెనర్జీ VS ఈడీ

-మొదటిపేజీ తరువాయి

టిఎంసి లీడర్లు సాల్ట్ లేక్ ఆఫీస్ బయట ఒక్కసారిగా గుమిగూడారు. ఉద్రిక్తత పెరుగుతున్న నేపథ్యంలో బిధాన్‌నగర్ పోలీస్ కమిషనర్ కూడా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈడీ అధికారులు పార్టీకి చెందిన రహస్య పత్రాలను, అభ్యర్థుల లిస్ట్, ఎన్నికల వ్యూహాల పేపర్స్ దొంగిలించారని ఆమె మమతా బెనర్జీ ఆరోపించారు. ఇది దర్యాప్తు కాదు, దొంగతనం అని ఆమె మండిపడ్డారు. ఈ దాడుల వెనుక కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నారని, తమ పార్టీ ఎన్నికల ప్రణాళికలను తెలుసుకోవడమే వారి లక్ష్యమని ఆమె ఆరోపించారు. ఈ దాడులకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. అయితే ఈ దాడులకు ఎన్నికలకు సంబంధం లేదని ఈడీ స్పష్టం చేసింది. బొగ్గు అక్రమ రవాణా ద్వారా వచ్చిన డబ్బును 2022 గోవా ఎన్నికల కోసం ఐ-ప్యాక్ సంస్థకు మళ్లించారని, ఆ కేసుకు సంబంధించిన ఆధారాల కోసమే సోదాలు చేశామని ఈడీ తెలిపింది. అంతేకాకుండా, తాము సోదాలు చేస్తున్నప్పుడు కొందరు కీలక వ్యక్తులు వచ్చి అక్రమంగా మా దగ్గర ఉన్న పత్రాలను లాక్కున్నారని ఈడీ ఎదురుదాడి చేసింది.

ూాూా =జూాణ : మహిళలు జాబ్ చేయడానికి ఇండియాలో బెస్ట్ సేఫ్ సిటీ ఇదే..

మమతా బెనర్జీ కేంద్ర దర్యాప్తు సంస్థల పనిని అడ్డుకుంటున్నారని బీజేపీ నాయకుడు సువేందు అధికారి విమర్శించారు. దర్యాప్తును అడ్డుకున్నందుకు ముఖ్యమంత్రిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ సహ వ్యవస్థాపకుడైన ప్రతీక్ జైన్, పశ్చిమ బెంగాల్‌లో అధికార పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఐటీ సెల్‌కు కూడా హెడ్ గా ఉన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ స్థాపించిన I`PAC, ముఖ్యంగా 2019 ఎన్నికల తర్వాత TMC సహా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసింది.

# రష్యా నుంచి చమురు కొంటే 500% సుంకం

-మొదటిపేజీ తరువాయి

తీవ్ర ప్రభావం పడనుంది. శ్వేతసౌధంలో బుధవారం ట్రంప్‌తో తన సమావేశం ఫలవంతంగా సాగిందని, రష్యాపై ఆంక్షల బిల్లుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సెనేటర్ లిండ్సే గ్రాహం తెలిపారు. 'శాంతి కోసం ఉక్రెయిన్ చాలావరకు మినహాయింపులకు అంగీకరించింది. పుతిన్ మాత్రం మాటలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు. అమాయకులను చంపుతూనే ఉన్నారు' అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ బిల్లు సకాలంలో ఆమోదం పొందాలని ఆకాంక్షించారు. 'ఈ బిల్లు అధ్యక్షుడు ట్రంప్‌నకు భారత్, చైనా, బ్రెజిల్ దేశాలకు వ్యతిరేకంగా వ్యవహరించడానికి అపారమైన పరపతిని కల్పిస్తుంది. ఈ దేశాలు చౌకగా చమురును కొనుగోలు చేస్తూ రష్యా ఆదాయం గడించడానికి కారణమవుతున్నాయి. ఆ దేశం ఉక్రెయిన్‌లో రక్తపాతం సృష్టిస్తోంది' అని గ్రాహం అభిప్రాయపడ్డారు. ఈ బిల్లుపై వచ్చే వారమే ద్వైపాక్షిక ఓటింగ్ జరుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

రష్యా నుంచి ఇంధనాన్ని కొంటున్న భారత్‌పై ట్రంప్ ఇప్పటికే 50 శాతం సుంకాలను విధించారు.

అమెరికా కొత్త బిల్లు నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. దాదాపు రూ.8 లక్షల కోట్ల సంపద ఆవిరైంది.

ఇద్దరు సెనేటర్ల ప్రణాళిక: రష్యాపై ఆంక్షల చట్టం-2025 పేరుతో బిల్లును గ్రాహం, బ్లూమెంథాల్ ప్రవేశపెట్టారు. ఉక్రెయిన్‌పై పుతిన్ చేస్తున్న యుద్ధానికి సహకరించే దేశాలపై అదనపు సుంకాలు, ఆంక్షలు విధించేందుకు దీనిని తీసుకొచ్చారు. దీని ప్రకారం.. ద్వితీయ పక్ష కొనుగోళ్లు, పునఃవిక్రయంపై 500 శాతం సుంకాలు అమలవుతాయి. 'భారత్, చైనా, బ్రెజిల్‌లపై సుంకాలను విధించడం ద్వారా యుద్ధాన్ని అడ్డుకోవడం సాధ్యమవుతుంది' అని గ్రాహం, బ్లూమెంథాల్ విడుదల చేసిన సంయుక్త ప్రకటన పేర్కొంది. పుతిన్ కస్టమర్లపై ఒత్తిడి తెస్తేనే యుద్ధం ఆగుతుందని వారు అభిప్రాయపడ్డారు.

**అమెరికాతో సంబంధాల్లో ప్రతి రోజూ సవాలే: కాంగ్రెస్**

దిల్లీ: భారత్, అమెరికా సంబంధాలు కల్లోలభరితంగా సాగుతున్నాయని, ప్రతి రోజూ ఓ కొత్త సవాలు ఎదురవుతోందని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడింది. భారత ప్రధాని బుజ్జగింపుల పోస్టులను అమెరికా పట్టించుకోకపోవడంతో రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారాయని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొనే దేశాలపై 500 శాతం సుంకాలను విధించే బిల్లును అమెరికా తేనుండటంపై ఆయన స్పందించారు.

**గతంలో తక్కువే..**

ప్రపంచంలో మూడో అతి పెద్ద చమురు దిగుమతిదారుగా భారత్ ఉంది. దేశీయ అవసరాలకు అవసరమైన ముడి చమురులో 88 శాతం విదేశాల నుంచే మన దేశానికి వస్తోంది. అయినా రష్యా నుంచి గతంలో అతి తక్కువ చమురునే భారత్ కొనుగోలు చేసేది. 2021 వరకూ చమురు దిగుమతుల్లో రష్యా వాటా 0.2 శాతమే. 2022లో ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగాక రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న రష్యా చౌకగా చమురు అమ్మజూపడంతో భారత్ దిగుమతులను పెంచింది.

రష్యా చమురుకు అతి పెద్ద దిగుమతిదారుగా అవతరించింది. దీంతో ఒక శాతం కంటే తక్కువగా ఉన్న దిగుమతులు ఏకంగా 40 శాతానికి చేరుకున్నాయి. అమెరికా హెచ్చరికల నేపథ్యంలో మళ్లీ దిగుమతులను భారత్ తగ్గించుకుంటూ వస్తోంది. నవంబరు మొత్తం దిగుమతుల్లో మూడో వంతు చమురు రష్యా నుంచి రాగా అది డిసెంబరు నాటికి నాలుగో వంతు కంటే దిగువకు పడిపోయింది. రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ సంస్థ కెప్లర్ అంచనా ప్రకారం.. నవంబరులో భారత్ రోజుకు 1.84 మిలియన్ బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంది. అదే డిసెంబరులో అది 1.2 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది.

# ఘనంగా ప్రారంభం అయిన సరస్ ఆజీవిక మేళా

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీనివాస్, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఎంపీఎంఏ డైరెక్టర్ కరుణ, జిల్లా కలెక్టర్, జీఎంసీ కమిషనర్, డిఆర్డిఏ ఇంచార్జ్ పి.డి విజయలక్ష్మి, మెప్మా అధికారులు, వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన ఎస్ హెచ్ జి మహిళలు, కూటమి ప్రభుత్వ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణలో IDTR ఏర్పాటు చేయండి

- మొదటి పేజి తరువాయి

**కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసిన అంశాలు:**

రాష్ట్రంలో డ్రైవింగ్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (IDTR) ఏర్పాటు, మద్దతు రవాణా మౌలిక వసతుల అభివృద్ధి కోసం 175 కోట్ల రూపాయల సాస్‌సీ (ూాూాజ) నిధుల మంజూరు

మోటార్ వాహనాల చట్టంలో ప్రతిపాదిత సవరణలు, వాటి ప్రభావం గురించి చర్చ తెలంగాణ రాష్ట్రంలో రహదారి భద్రత, డ్రైవర్ శిక్షణ, రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వ సహకారం అత్యవసరమనికేంద్ర మంత్రికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన అంశాలను సానుకూలంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు నితిన్ గడ్కరీ.

# మాది నార్కో టెర్రరిజం కాదు.. అమెరికాదే ఇంధన దురాశ:

-మొదటిపేజీ తరువాయి

సమస్యలను తెచ్చిపెట్టింది, ఎందుకంటే ఉత్తరాది ఇంధన దురాశ మన దేశ వనరులను కోరుకుంటుందని మీ అందరికీ తెలుసు.. అంటూ తీవ్ర ఆవేదనతో.. అమెరికాపై ఆక్రోషంతో మాట్లాడారు. వెనిజులా ప్రభుత్వం నుండి అమెరికా పూర్తి సహకారాన్ని పొందుతోందని, దాని చమురు నిల్వలపై సంవత్సరాల తరబడి నియంత్రణను కొనసాగిస్తుందని అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన తర్వాత రోడ్రిగ్జ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తాము అవసరమని భావించే ప్రతిదాన్ని వెనిజులా ఇస్తుందని అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన విషయం తెలిసిందే.

అమెరికాతో ఏకపక్ష ఒప్పందాన్ని తోసిపుచ్చారు తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగ్జ్. ఇరు వైపులా ప్రయోజనం పొందేలా వాణిజ్య, ఇంధన సహకారానికి ఒప్పుకుంటామని.. కానీ.. దురాశతో దోపిడీ కుట్రలను తిప్పి కొడతామని హెచ్చరించారు. వెనిజులాతో అమెరికా సంబంధాలు దెబ్బతిన్నప్పటికీ చమురు మార్కెట్‌ను తెరవాలనే వెనిజులా నిర్ణయాన్ని రోడ్రిగ్జ్ సమర్థించారు. మాజీ ప్రసిడెంట్ మదురోను తొలగించడానికి అమెరికా చేసిన ప్రయత్నం ఇరుదేశాల మధ్య సంబంధాలపై మాయని మచ్చలా నిలిచిందని అన్నారు. ఇటీవలి పరిణామాల క్రమంలో అమెరికా దళాలు ఆంక్షల కింద రెండు ట్యాంకర్లను స్వాధీనం చేసుకున్నాయి. వెనిజులా ముడి చమురు అమ్మకాలను పర్యవేక్షించడానికి, ప్రపంచతో పెట్రోలియం వ్యాపారాలను నిర్వహించడానికి అమెరికా అధికారులు ప్రణాళికలను ప్రకటించారు. ఈ చర్య వెనిజులా ఆయిల్ సెక్టార్ నియంత్రణ చుట్టూ పెరుగుతున్న ఉద్రిక్తతలను ప్రతిబింబిస్తుందనే చెప్పాలి.

**చాలా డబ్బు సంపాదిస్తామని ట్రంప్ సంచలన ప్రకటన !**

అంతకుముందు యూఎస్ ప్రసిడెంట్ ట్రంప్ చేసిన ప్రకటన వెనిజులా ఆగ్రహానికి దారితీసింది. వెనిజులా ఆయిల్ నిల్వలు తమ ఆధీనంలో ఉన్నాయని.. దీంతో చాలా డబ్బు సంపాదిస్తామని ట్రంప్ ప్రకటించారు. లాటిన్ అమెరికా దేశం వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను బంధీగా పట్టుకున్న కొద్ది రోజులకే ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. వెనిజులాపై పూర్థి ఆధిపత్యం సాధించామని అన్నారు. వెనిజులా ఆయిల్ నిల్వలు పూర్తిగా తమ ఆధీనంలోకి వచ్చాయని.. ఇక నుంచి అమెరికా చాలా డబ్బు సంపాదిస్తుందని సంచలన ప్రకటన చేశారు. న్యూయార్క్ టైమ్స్ తో మాట్లాడుతూ.. అమెరికా ముమ్ముందు మంచి రోజులు చూస్తుందని పేర్కొన్నారు ట్రంప్. వెనిజుల తాత్కాలిక ప్రసిడెంట్ డెల్సీ రోడ్రిగెజ్ ప్రభుత్వానికి శుభపరిణామం అని ట్రంప్ అన్నారు. వెనిజులాలో అమెరికన్ ఆయిల్ కంపెనీలు.. అక్కడి మౌలిక కల్పనలను పునర్మిస్తామని.. చెప్పారు. లాటిన్ అమెరికాను నడపడంలో తమపై ఎలాంటి భారం పడదని అన్నారు. వెనిజులాను ఎన్నాళ్లు అధీనంలో ఉంచుకుంటారని అడిగిన ప్రశ్నకు.. మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాది లేదా.. చాలా రోజులు అన్నట్లు ట్రంప్ చెప్పారు. ఇటీవలే అమెరికా అధికారులు కూడా ఇలాంటి స్టేట్ మెంట్స్ చేశారు . వెనిజులాను యూఎస్ చాలా వరకు గుప్పెట్లో ఉంచుకుంటుందని.. కరాకస్ ఆయిల్ నిల్వలను, ఎగుమతులను తమ ఆధీనంలోకి తెచ్చుకుంటామని తెలిపారు. వెనిజుల ఆయిల్ సెక్టార్ పై ఉన్న సాంక్షన్స్ ను ఎత్తివేయనున్నట్లు ప్రకటించారు. క్రూడ్ ఆయిల్ వెలికితీయడం, అమ్మడం జరుగుందని.. అమెరికా ఎనర్జీ సెక్రెటరీ క్రిస్ వైట్ బుధవారం (జనవరి 07) అన్నారు. ముందుగా స్టోర్ చేసిన ఆయల్ అమ్ముకుని.. ఆ తర్వాత ఉత్పత్తి పెంచుతామని చెప్పారు.

# కుక్కలు వద్దు .. పిల్లులు పెంచండి..

-మొదటిపేజీ తరువాయి

చేసింది. ఎలుకల నియంత్రణలో పిల్లలే మేలుకేసు విచారణ సందర్భంగా జస్టిస్ సందీప్ మెహతా కీలక వ్యాఖ్యలు చేశారు. కుక్కలను పెంచుకునే కంటే పిల్లులను పెంచుకోవాల న్నారు. ఎలుకల నియంత్రణలో పిల్లులు కీలక । పాత్ర పోషిస్తాయని సూచించారు. కాబట్టి కుక్కలకంటే పిల్లులను పెంచేందుకు ప్రోత్స హించాలన్నారు. సీనియర్ అడ్వొకేట్ సీయూ సింగ్ వాదనల సందర్భంగా కుక్కలు లేకపోతే ఎలుకలు, కోతుల సమస్య పెరుగుతుందని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన జస్టిస్ మెహతా.. "కుక్కలు, పిల్లులు పరస్పరం శత్రు వులు.. పిల్లులు, ఎలుకలు బద్ధ శత్రువులు.. వీధుల్లో కుక్కల సంఖ్య తగ్గితే పిల్లుల సంఖ్యపెరుగుతుంది.. అప్పుడు అవి ఎలుకలను తింటాయి కదా" అంటూ సరదాగా వ్యాఖ్యా నించారు...

**యానిమల్ బర్త్ కంట్రోల్**

వీధి కుక్కల నియంత్రణకు యానిమల్ బర్త్ కంట్రోల్ నియమాలే సరైన మార్గమని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. భారీ సంఖ్యలో కుక్కలను షెల్టర్లలో ఉంచితే వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదముందని హెచ్చరించారు. అయితే ఈ కేసులో తదుపరి వాదనలు రేపు కొనసాగనున్నాయి.

## శ్రీ విద్య పాఠశాల ను సందర్శించిన జె డి లక్ష్మ నారాయణ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 08,** భద్రాచలం పట్టణం లో ఉన్న శ్రీ విద్య పాఠశాలను రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, జేడీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జె. డి లక్ష్మ నారాయణ బుధవారం సందర్శించారు. ఈ సందర్బంగా పాఠశాల సీఈఓ చైతన్య కృష్ణ శాలువతో సన్మానించారు. అనంతరం జేడీ లక్ష్మ నారాయణ మాట్లాడుతూ చదువులో అందరు రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని అన్నారు. చదువుతో పాటు దేశ సేవలో ముందు ఉండాలని, సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదగాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు కంభంపాటి సురేష్, ఆడుసుమిల్లి జగదీశ్, శ్రీ విద్య పాఠశాల ప్రిన్సిపాల్ హన్సి, జోనల్ ఇంచార్జి సాయి కృష్ణ, ఎజి ఏం రవీంద్ర నాథ్, జెసప్ప, అలీమ్ ఖాన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ.

: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 08,** టెట్ 2026 పరీక్షల నిర్వహణలో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.
ఈ పరీక్ష కేంద్రంలో సెషన్‌ఉ×కు మొత్తం 100 మంది అభ్యర్థులు కేటాయించగా, అందులో 87 మంది హాజరై 13 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా సెషన్‌ఉ××కు 100 మంది అభ్యర్థులు కేటాయించబడగా, 56 మంది హాజరై 44 మంది గైర్హాజరయ్యారని కలెక్టర్ వివరించారు.రెండు సెషన్లలోనూ పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు, పరీక్ష నియమ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

## మత్తు కంటే ఆనందాన్ని ఇచ్చేది గౌరవప్రదమైన జీవితం.

- న్యాయమూర్తి పి.శివ నాయక్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 08,**
తాత్కాలికంగా మత్తు కలిగించే ఆనందం కన్నా, జీవితంలో ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడు సమాజం మనకు ఇచ్చే ఆనందం కోటి రెట్లు గొప్పదని భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి. శివ నాయక్ విద్యార్థులకు సూచించారు.
గురువారం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవలు ప్రాధికార సంస్థ నిర్వహించిన మత్తుమందుల అవగాహన, న్యాయ అవగాహన మరియు ఆరోగ్య సంక్షమ మార్గ నిర్దేశ పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం పురస్కరించు కొని ఈనెల 5 నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా స్థానిక డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మత్తు పదార్థాలు వాడకం వలన జరిగే అనర్థాలపై వారికి విపులంగా వివరించడం జరిగిందని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కే. జాన్ మిల్టన్ , భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ దుర్గ భవాని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవదానం, శిశు మహిళా సంక్షమ అధికారి రూప, న్యాయవాది తిరుమలరావు, కళాశాల ఎన్ఎస్ఎస్ పి వో డాక్టర్.కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పివో బి.సుధాకర్ రావు, అధ్యాపకులు హిమజ, కపిల భారతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది...

- టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు మాజీ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్...
- సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల కాల పరిమితి ముగిసినందున తక్షణమే ఎన్నికల నిర్వహించాలి...
- చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 08,**తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు మాజీ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 30 వేల మంది యువకులకు ఉద్యోగాలు ఇచ్చాము. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఉద్యోగాల విమర్శించారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా వాడుకొని నిధుల దుర్వినియోగానికి పాటుపడుతున్నారని ఆరోపించారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు 19 వేల కోట్ల రూపాయలు మాత్రమేనని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 24 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సిన స్థితి వచ్చిందని పేర్కొన్నారు. సింగరేణి రక్షించడానికి కార్మికులకు జీతభత్యాలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 48 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏఐటియుసి ఐ ఎన్ టి యు సి సంఘాలు మెడికల్ బోర్డు ప్రతి నెలలో రెండు పర్యాయాలు నిర్వహిస్తామని చెప్పి గడిచిన 10 నెలల్లో ఒక్క బోర్డు కూడా నిర్వహించలేదని విమర్శించారు. వేలాది మంది కార్మికులు మరియు వారి కుటుంబాలు తీవ్ర ఆందోళన అశాంతితో గందరగోళంలో ఉన్నారని పేర్కొన్నారు.సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల కాల పరిమితి ముగిసినందున తక్షణమే ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యంతో జరిగే సంప్రదింపులకు అన్ని కార్మిక సంఘాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య అధికార ప్రతినిధి పర్లపల్లి రవి కోశాధికారి చెల్పూరి సతీష్, కేంద్ర ఉపాధ్యక్షులు మెడికల్ సంపత్ కుమార్ మంగీలాల్ కూసన వీరభద్రం ప్రభాకర్ రెడ్డి సదానందం 11 డివిజన్ల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ ఐలి శ్రీనివాస్ నాగేల్లి సాంబయ్య మల్రాజు శ్రీనివాసరావు మేడిపల్లి సంపత్ బండి రమేష్ బడితల సమ్మయ్య నాగేల్లి వెంకటేశ్వర్లు గడప రాజయ్య తుమ్మ శ్రీనివాసరావు జాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం....




సంగం వెంకట పుల్లయ్య, మోటార్ వాహనాల తనిఖీ అధికారి...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్),జనవరి 08,**రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా అరికట్టాలంటే రవాణా శాఖ అధికారుల చర్యలతో పాటు ప్రజల బాధ్యతాయుతమైన భాగస్వామ్యం అనివార్యమని భద్రాచలం మోటార్ వాహనాల తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026లో భాగంగా, ఈ రోజు భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయానికి వివిధ సేవల నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులు, వాహనదారులు మరియు సాధారణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం చేయాలని సూచించారు.
అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని స్పష్టం చేశారు.
ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్ లను గౌరవించి, ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.
రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై జాగ్రత్తను పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శివయ్య, సిబ్బంది భీముడు తదితరులు పాల్గొన్నారు.
పొల్యూషన్ సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు, బ్లాక్ ఫిల్మ్‌పై స్పెషల్ డ్రైవ్
భద్రాచలంలోని కూనవరం రోడ్డులో వాహనాల తనిఖీ కార్యక్రమం (స్పెషల్ డ్రైవ్) నిర్వహించడం జరిగింది.
ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఒక వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది.
వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు మోటార్ వాహనాల చట్టం ప్రకారం తప్పనిసరిగా ఉండాలని, అలాగే పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోవడం, బ్లాక్ ఫిల్మ్ వినియోగం వంటి ఉల్లంఘనల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎం.వి.ఐ. సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు.

## టిఆర్ టిఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన -ఎమ్మార్వో, ఎంఈఓ, డిడిఓ, డిడిఓ

**జనవరి 08 సీ కే న్యూస్ చేగుంట :**
చేగుంట మండల కేంద్రంలో టిఆర్ టిఎఫ్ క్యాలండర్ ఆవిష్కరణ చేసిన ఎంఈఓ మేడం, ఎమ్మార్వో శివ ప్రసాద్ మక్క రాజుపేట్ డిడిఓ వెంకట్ రామ్ రెడ్డి, బోనాలు డిడిఓ క్రిష్ణ రావు, ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో టిఆర్ టిఎఫ్ అధ్యక్షుడు, జగన్ లాల్, కార్యదర్శి దేవరాజ్, వెంకన్న, రషీద్,గోవింద్, శ్రీనివాస్, కిషన్, రాజిరెడ్డి, పరుశరాములు, ఉమారాణి, రమ్యశ్రీ, సవితా రాణి, సరిత, నర్సింహా రెడ్డి, ఖాజ, రాజచారి, కనక లక్ష్మి, సంతోష్ రెడ్డి, హిమవర్షి, రమేష్ బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు,




## ఊరువాడ దండు లా కదలిరావాలి

- చరిత్రలో నిలిచిపోయేలా జనవరి18న బహిరంగ సభ
- బైక్ ర్యాలీ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**జనవరి 18న జరిగే సభకు చింతకాని మండలం నుంచి ఊరువాడ దండులా కదలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు కోరారు. సిపిఐ శాతం వసంత వసంతాలు ముగింపు సభ జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన బైక్ ర్యాలీని గురువారం చింతకాని మండలం వందనంలో ఏపూరి ప్రారంభించారు. వందనం నుంచి ప్రారంభమైన ర్యాలీ అన్ని గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన సభల్లో రవీంద్రబాబు మాట్లాడుతూ కమ్యునిజం అజేయమని.. మరో వందేళ్లు ప్రజల హృదయంలో కమ్యునిజం నిలిచి ఉంటుందన్నారు. సిపిఐ ఆవిర్భావం నుంచి అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచిందన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలతో పాటు రైతులు యువజనులు మహిళ, విధ్యార్ధి, వ్యవసాయ కార్మిక సమస్యలపై చారిత్రక పోరాటాలు చేసి అపూర్వ విజయాలను సాధించిందన్నారు. భారత కమ్యునిస్టు పార్టీ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సువర్ణాక్షర లికితమని ఈ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని సాయుధ పోరాటం తెలంగాణ సమాజం పై తీవ్ర ప్రభావం చూపిందని, ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చి జనజీవితంలో గొప్ప మార్పు తెచ్చిందన్నారు. వందేళ్ల సుధీర్ఘ పోరాటాన్ని నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు ప్రజలను సిద్ధం చేసేందుకు 2026 జనవరి 18న ఖమ్మంలో చారిత్రక సభ నిర్వహిసున్నటు పేర్కొన్నారు. జనవరి 18న సాయంత్రం నాలుగు గంటలకు డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాదిమందితో బహిరంగ నిర్వహిస్తున్నామని ఈ సభకు తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలిరానున్నారన్నారు. ఈ సభను జయప్రదం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, , పావులూరి మల్లిఖార్జునరావు, కూచిపుడి రవి, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, చిన్నమండవ, బస్వాపురం సర్పంచ్లు పర్చా రామచంద్రరరావు, ఆవుల నర్సింహారావు, నాయకులు కొల్లి సీతయ్య, తాళ్ళూరి యాదగిరి, సింగారపు సత్యనారాయణ, కొల్లి రవి, గోగుల ఆది, తుపాకుల లక్ష్మీ నారాయణ, అమర్లపూడి వెంకన్న, వడిమల వెంకటనర్సయ్య, అమర్లపూడి శ్రీనివాసరావు, తుళ్ళూరి శ్రీనివాసరావు, ఆవుల పుల్లారావు, షేక్ దస్తగిరి,తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**
ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది... ఈ సంవత్సరం క్రీడోత్సవాలను ఖ౧= ఫౌండేషన్ చైర్మన్, దీ=ా రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుంది...ఈ రోజు సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది...
పోటీలు & బహుమతులు:
ముగ్గుల పోటీలు
ప్రథమ బహుమతి 6,116/- + చీర
ద్వితీయ బహుమతి 5116/- + చీర
తృతీయ బహుమతి 4116/-+ చీర
క్యారమ్ బోర్డు డబుల్స్
ప్రథమ బహుమతి - 5116/-
ద్వితీయ బహుమతి - 3116/
క్యారమ్ సింగిల్స్
ప్రథమ బహుమతి - 3116/-
ద్వితీయ బహుమతి 2116/-
బి చెస్
ప్రథమ బహుమతి 3,116/-
ద్వితీయ బహుమతి 2,116/-
రసాకాసి,కుర్చీల ఆటలు తదితర వినోదాత్మక కార్యక్రమాలు పోటీల కలవు




ఇట్టి కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ జడ్పీటీసీ ప్రతికంతం పూర్ణచందర్ రాజు, దీప్తీ గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య, జూ× కార్యదర్శి మజ్జిగ నర్సయ్య అఖిలపక్ష నాయకులు యాస ఇంద్రారెడ్డి, రచ్చ గోవర్ధన్, కోరే బిక్షపతి, బొబ్బలి ఇంద్రారెడ్డి, సోలిపురం అరుణ,రంగ శ్రీను, ఉప్పల ముత్యాలు,వంగ శ్రీనివాస్, నాతి రాజు, మజ్జిగ రాంబాబు,పరకాల రాంబాబు వార్డు సభ్యులు కొంగరి పుష్పలత పరుషరాములు,తవిటి శైలజ రాజు, నోముల రజిత యాదగిరి, గడ్డం సతీష్, గట్టు విశాల్, కూరెళ్ళ అనిల్ యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, ఎండీ అజీమ్, మురారిశెట్టి వెంకన్న, కోరే అయ్యాలం,సూరారం రాము, లోడి రవి, పాశం శేఖర్, యాస శ్రీకాంత్, లోడి ప్రదీప్,కోరే గణేష్, కదిరే శివ, నాతి సాయి ప్రసాద్, కోరే ప్రశాంత్, బుషిగంపల లోకేష్, బబ్బూరి లింగం, బీసు శ్రీహరి,ఎలిమినేటి ఎలేందర్, ఎలిమినేటి నరసింహ,వీరేష్ తదితరులు పాల్గొన్నారు...

# మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పోగొట్టుకున్న/దొంగిలించబడిన 1039 మొబైల్ ఫోన్ల రికవరీ

**మల్కాజిగిరి పోలీసులచే రూ. 2 కోట్ల 8 లక్షల విలువైన ఫోన్లు స్వాధీనం**

సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :ఈ రోజుల్లో మొబైల్ పరికరాల వాడకం పెరగడం వల్ల మొబైల్
ఫోన్ల.దొంగతనాలు.పోగొట్టుకోవడం.పెరుగుతున్నాయి.
తర్వాత ఈ ఫోన్‌లను వివిధ వ్యక్తులు రకరకాల మార్గాల ద్వారా పొంది ఉపయోగిస్తున్నారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ (జజు×=) అనేది ఇటువంటి మొబైల్ ఫోన్‌లనుగుర్తించడానికి ఒక సౌకర్యం.మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ శ్రీ అవినాష్ మొహంతి, ఐపిఎస్ ఆదేశాల మేరకు, సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ (జజు×=) పోర్టల్ సహాయంతో పోగొట్టుకున్న/దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను రికవరీ చేయడానికి సిసిఎస్ ఎల్బీ నగర్ మరియు మల్కాజిగిరిలో ఐటి సెల్ సహాయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేక బృందాలు ఆరు నెలల వ్యవధిలో రూ. 2 కోట్ల 8 లక్షల విలువైన సుమారు 1039 మొబైల్ ఫోన్‌లను రికవరీ చేశాయి.1 ఎల్బీ నగర్.. 7392 మల్కాజిగిరి.. 300మొత్తం.. 1039.ఈ సంవత్సరం ఇప్పటివరకు, సుమారు 4733 మొబైల్ ఫోన్‌లు (పైన పేర్కొన్న రికవరీతో సహా) రికవరీ చేయబడ్డాయి.ఈరోజు అంటే, 08వ జనవరి, 2025న, మల్కాజిగిరి పోలీసులు మొబైల్ ఫోన్‌లను వాటి అసలైన యజమానులకు అందజేశారు మరియు వారితో మాట్లాడి, ఈ విషయంలో మల్కాజిగిరి పోలీసుల పనితీరుపై వారి అభిప్రాయాన్ని తీసుకున్నారు. మొబైల్ ఫోన్‌లలో నిల్వ ఉన్న విలువైన సమాచారాన్ని రక్షించుకోవాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. తమ మొబైల్ పరికరాలను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అందుకున్నందుకు అసలైన యజమానులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు మరియు ఈ విషయంలో మల్కాజిగిరి పోలీసుల పనిని ప్రశంసించారు.
శ్రీ కె. గుణ శేఖర్, ఐపిఎస్, డిసిపి క్రైమ్స్, శ్రీ సిహెచ్. రామేశ్వర్, అదనపు డిసిపి క్రైమ్స్, శ్రీ కరుణ సాగర్ ఎసిపి క్రైమ్స్, సిసిఎస్ ప్రత్యేక బృందాలు మరియు ఐటి సెల్ అధికారులు ఈ విషయంలో కృషి చేశారు.ప్రతి సిసిఎస్‌లో ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, ఏఎస్ఐ, హెచ్‌సి, పిసిలతో పాటు సిఇఐఆర్ పోర్టల్ ఇన్‌ఛార్జ్‌లతో కూడిన ప్రత్యేక బృందాలు, శ్రీ సిహెచ్. రామేశ్వర్, అదనపు డిసిపి క్రైమ్స్, శ్రీ కరుణ సాగర్ ఎసిపి క్రైమ్స్ నోడల్ అధికారులుగా వ్యవహరించి ప్రత్యేక బృందాల పనిని పర్యవేక్షించారు.ప్రజలకు సూచనలు:-దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను కొనడం మరియు అమ్మడం నేరం.అధీకృత బిల్లు లేకుండా మొబైల్ ఫోన్‌లను కొనవద్దు.మొబైల్ పరికరంలో వినియోగదారుడి వ్యక్తిగత డేటా ఉంటుంది. ప్రయాణాలు చేస్తున్నప్పుడు మరియు రద్దీగా ఉండే ప్రాంతాల్లో తిరుగుతున్నప్పుడు మొబైల్ ఫోన్‌లను సరిగ్గా భద్రపరచండి.
నేరస్థులు నేర కార్యకలాపాలు మరియు సైబర్ నేరాల కోసం దొంగతనం మొబైల్‌లను ఉపయోగించవచ్చు. బలమైన భద్రతా పాస్‌వర్డ్‌లను ఉపయోగించండి మరియు టఱఅఎ ఎఎ ఎవజఱఎవ సెట్టింగ్‌ను సక్రియం చేయండి.విలువైన సమాచారం కోల్పోకుండా ఉండటానికి ఎప్పటికప్పుడు బ్యాకప్ డివైజ్ డేటా.మొబైల్ పోయినా లేదా దొంగిలించబడినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు తెలియజేయగలరు




# తిరుమలాపురంలో ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండల పరిధిలో తిరుమలాపురం గ్రామంలో గత వారం రోజుల నుండి కొనసాగింది ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం గురువారంతో ముగిసింది,
ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగలవంచ కళాశాల ప్రిన్సిపాల్
శ్రీ పి నవీన్ బాబు గారి అధ్యక్షతన ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది, వారం రోజులు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు ,
మొక్కలు నాటడం ,వైద్య శిబిరాలు, ర్యాలీలు నిర్వహించి గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ప్లాస్టిక్ నిషేధం, డ్రగ్స్ నియంత్రణపై వాలంటీర్స్ ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు, ముఖ్యం కార్యక్రమం భాగంగా ఖమ్మం జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహించి గ్రామీణ పరిసరాలతో మమేకం అయ్యారని అదేవిధంగా జీవితంలో కూడా తల్లిదండ్రులకు సహాయం చేస్తూ ఇతరులకు సహాయపడుతూ ఉండాలని వివరించారు,
తిరుమలాపురం సర్పంచ్ చాపల మండలం వీరబాబు మాట్లాడుతూ వారం రోజులపాటు మా గ్రామానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించారని,ఇంకుడు గుంతలు తీశారని ,మొక్కలు నాటారని ,వివిధ కార్యక్రమాలు నిర్వహించారని, దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని మంచి మార్గంలో ఉంటూ ఇతరులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు
ఈ సందర్భంగా వాలంటీర్స్ కు
డిపిఓ చీ,శ్రీనివాసరావు ,
ప్రిన్సిపాల్ నవీన్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి మల్లయ్య చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జీ నాగమణి, వార్డ్ మెంబర్స్ అరుణ విజయ సిహెచ్ మధు గ్రామ పెద్దలు పాల్గొన్నారు,
కళాశాల సిబ్బంది వరప్రసాద్, అయుబ్ ఖాన్, కృష్ణార్జునరావ్ ,
అల్లు విజయ్, వెంకట్ రెడ్డి, శ్రీనివాసరావు, రాంబాబు, నాగేశ్వరరావు ,వీరాంజనేయులు, ఐలేశ్వర్, వేణుగోపాల్ ,ఉష, పద్మావతి ,యశోద ,సాయిచరణ్, సూరారెడ్డి పాల్గొన్నారు.

# మైనంపల్లి హనుమంతరావు గారి పుట్టినరోజు సందర్భంగా మెడికల్ క్యాంపు

- పలుచోట్ల రక్తదాన శిబిరాలు అన్నదాన కార్యక్రమాలు




సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా :అన్నా అంటే నేనున్నా అంటూ ప్రతిపనికి ముందుండి ప్రజాహితం కోరే మైనంపల్లి హనుమంతన్న గారి 60వ పుట్టినరోజు సందర్భంగా గురువారం రోజున మన ప్రియతమ నాయకులు భరత్ నగర్ చౌరస్తాలో కంటెస్టెడ్ కార్పొరేటర్ పోతుల ఉమామహేశ్వరి వినోద్ యాదవ్ డివిజన్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో, మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఇన్చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి బి బ్లాకు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.కే సీను గుండు నిరంజన్. కపిల్. మరియు సీనియర్ నాయకుడు వెంకన్న హమీద్ భాయ్, ఫారుక్, భాస్కర్, శివాజీ, చందు ఎల్లం గడ్డం సత్తి అన్న ప్రేమ్ చరణ్, దేవ సహాయం, నర్సింగ్ రావు, కృష్ణ యూత్ కాంగ్రెస్ అజయ్ షకీల్ పాండురంగ చారి, బన్నీ, మహిళా నాయకురాలు భాగ్యరాన్ని, మైముదా జాన్వి, సునీత, పద్మ, కాసింబి, అనిత, మరికొందరు నాయకులు పాల్గొన్నారు

# సత్యావతికి పలువురు నివాళులు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కోలేటి సత్యవతికి పలువురునివాళు లర్పించారు.



కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చిరంజీవి,సీకే న్యూస్ రిపోర్టర్ గుడిదిపిచ్చయ్య, బోనకల్ సాక్షి రిపోర్టర్ సురభి వెంకన్న ,
ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్
చావా అరుణ్ కుమార్, ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ పెన్షన్స్ యూనియన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబటి శాంతయ్య, మాజీ సర్పంచ్ సామినేని అప్పారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి లచ్చయ్య,అంబటిఆనందరావు ,ఎల్లంపల్లి సతీష్, ఆలస్యం శ్రీనివాసరావు,గురజాల జయ,
టిఆర్ఎస్ పార్టీ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ,సామినేని బాబురావు,అంబటి వెంకటి,
ముప్పిడి వెంకటేశ్వర్లు, నెల్లూరి రమేష్ ,తోటకూరి వెంకట నరసయ్య, ఆలస్యం రవి,రౌతు అప్పారావు ,
ఆలస్యం కృష్ణమూర్తి ,ఆలస్యం చిన్న అప్పారావు,బిజెపి నాయకులు కొండ గోపి, మద్దినేని వెంకటేశ్వరరావు,
తెలుగుదేశం నాయకులు ఏటుకూరి రవి, గుడిపూడి మాధవరావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, కన్నీటి శ్రీను, మండెపూడి మదన్, నన్నక నాగేశ్వరరావు,నన్నక అప్పారావు,అయినాల నాగేశ్వరావు,బోడిపుడి కిరణ్,
యరదేశి గోపాలరావు,అన్న పోగు తిరుపతిరావు
తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి లో నర్సరీ ప్రారంభించిన సర్పంచ్. కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి



సి.కె న్యూస్ఆత్మకూర్ (ఎం) రిపోర్టర్ షేక్ అజీజ్:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని సర్వేపల్లి గ్రామంలో ఈరోజు స్థానిక సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి నర్సరీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నర్సరీ లో మొక్కలు పెంచి గ్రామం చుట్టూ మొక్కలు నాటి పెంచడం వలన ఆక్సిజన్ తో పాటు వర్షాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంజ నరేష్, జిపిఓ సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ దంతూరి శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ పొనగానీ అండాలు, వార్డ్ మెంబర్ మచ్చ రాజు, ముక్కాముల నర్సయ్య, మచ్చ రామచందర్, బద్దుల జాంగిర్, ఇంజామూరి సంధ్య,మచ్చ మంజుల, కల్వకుంట్ల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీ కి స్వాగతం పలికిన సిపిఐ సీనియర్ నాయకులు సర్పంచ్ పర్చ రామచంద్రరావు రావు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.జనవరి 18న ఖమ్మంలో జరిగే సభకు చింతకాని మండలం నుంచి మండల వ్యాప్తంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.. చిన్నమండవ గ్రామానికి చేరుకున్న ర్యాలీను సిపిఐ సీనియర్ నాయకులు సర్పంచ్ పర్చ రామచంద్రరావు ఘనంగా స్వాగతం పలికారు.. గ్రామంలోని ప్రతి వీధిలో తిరుగుతూ ఈనెల 18న జరిగే సిపిఐ 100 వసంతాల ముగింపు విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దుసరి గోపాల్ రావు,తుపాకుల లక్ష్మీనారాయణ,మద్దెల అంజయ్య గుండ్ల నాగరాజ్ ,తంగిరాల తిరపయ్య, గుండ్ల ప్రభుదాస్,గుండ్ల రాంబాబు,పట్టా సుధాకర్ ,గుండ్ల కిశోర్, కాశీమల ఇస్సాక్ ,మోచర్ల హరిబాబు, పాల్గొన్నారు..



# పోరాటం నుంచి పాలన వరకు మాదిగల చరిత్రాత్మక అడుగు




- మాదిగ ఐక్యతకు నాంది నూతన మాదిగ సర్పంచుల సన్మాన కరపత్రం ఆవిష్కరణ
- ఎంఆర్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ

సి కె న్యూస్ భువనగిరి ప్రతినిధి షేక్ అజీజ్:యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) జిల్లా అధ్యక్షుడు భూషి మహేష్ మాదిగ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మాదిగ సర్పంచుల సన్మాన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బొట్ల శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీసాల ఉప్పలయ్య పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మేడి పాపన్న మాదిగ మాట్లాడుతూడ
యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన మాదిగ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించనున్న సన్మాన కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభ మాదిగల ఐక్యతను, రాజకీయ చైతన్యాన్ని స్పష్టంగా చాటిచెప్పే వేదికగా నిలుస్తుందన్నారు.
రానున్న సన్మాన సభకు రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, దామోదర రాజనర్సింహతో పాటు పలువురు ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం మాదిగ సమాజంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, ఐక్యతకు ప్రతీకగా నిలవనున్నదని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరేళ్ల రమేష్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి బొట్ల శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీసాల ఉప్పలయ్య, యువసేన రాష్ట్ర అధ్యక్షుడు క్యాశగళ్ల రమేష్, రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, గుర్రం మహేందర్, బొట్ల శ్రీనివాస్, సంగి స్వామి, ఇటుకల శ్రీనివాస్, కలుకుంట్ల రమేష్, వడ్లకొండ శ్రీకాంత్, కుమార స్వామి, వంగపల్లి శ్రీనివాస్, బైరపాక సురేష్, బొట్ల పరమేష్, పెరుమాండ్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టిన సర్పంచ్.

- సామ సరస్వతి రాంరెడ్డి



సి కే న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు జనవరి 8.
- వలిగొండ రిపోర్టర్ కుమారస్వామి : - మండల పరిధిలోని ముద్దాపురం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామంలో ఉన్న చెత్త గ్రామ సర్పంచ్ సామ సరస్వతి రాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో గురువారం రోజున గ్రామంలోనీ పలు కాలనీలలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు చెత్తను గ్రామపంచాయతీకి సంబంధించిన వాహనంలో వేయాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలు గ్రామ పరిశుభ్రత లో భాగంగా నూతన పాలకవర్గానికి ప్రజలు సహకరించాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే గ్రామం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బడక శ్రీనివాస్, సెక్రెటరీ లాలయ్య గూడూరు సుగుణమ్మ యాదిరెడ్డి ,వాకిటి మంజుల , మచ్చేందర్ రెడ్డి, శ్యామల చైతన్య నాగిరెడ్డి, సోలిపురం బుచ్చిరెడ్డి, సామరాజేందర్ రెడ్డి బత్తుల బిక్షపతి, వాకిటి కొండల్ రెడ్డి, నర్సిరెడ్డి , గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఇంద్రానగర్ కాలనీలో ప్రజాసేవ చేస్తున్న కూరెల్ల అనిల్.



సి కె న్యూస్ ఆత్మకూర్( ఎం). రిపోర్టర్ షేక్ అజీజ్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం). మండల కేంద్రంలో 12వ వార్డులో ప్రజాసేవ కూరెళ్ళ అనిల్ మరోసారి ప్రజాసేవ గొప్పధనని చాటుకున్నాడు రోడ్డు మీద ఉన్న బోర్ వాటర్ వృధాగా వెళు తున్న దాన్ని మాన్యువల్ లోకి మళ్ళించడం ప్రజలకు ఇబ్బంది కలగకుండా మరియు రోడ్ ధ్వంసం కాకుండా మరమ్మతులు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా.గ్రామ శాఖ ఉపాధ్యక్షులు. ఉగ్గే నరేష్. గట్టు శేఖర్ బద్దుల వెంకన్న కొంగరి విద్యాసాగర్ వేముల అశోక్ గట్టు విజయ్ బొడ్డు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నమండవ గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ ని సందర్శించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి : చిన్నమండవ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కూల్ కి వెళ్లి ప్రధానోపాధ్యాయులు, వారి సిబ్బందితో మాట్లాడి, పిల్లలయొక్క చదువులగురించి, వారి హాజరు గురించి అడిగి తెలుసుకున్నారు, అలాగే పదవతరగతి వారికి మరొక రెండు నెల్లల్లో వార్షిక పరీక్షలు ఉన్నందున బాగా చదువుకోవాలని, మంచి మార్కులతో అందరూ పాస్ అవ్వాలని కోరారు, అలాగే స్కూల్ లో మధ్యాహ్నం భోజనం పథకం గురించి, భోజన సదుపాయాల గురించి, అన్నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు, అట్లాగే ఏమైనా సమస్యలు ఉంటే మాకు తెలియజేస్తే మేము మన స్థానిక శాసనసభ్యులు, మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు గౌరవ భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమం లో 1వ వార్డ్ నెంబర్ శామాకూరి రామారావు,సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు ,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.....



## అసెంబ్లీ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డొనేషన్స్...

- ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా
- స్వచ్ఛందంగా అవయవాలు రిజిస్ట్రేషన్...



**వనపర్తి జనవరి/ 8 , (సి కే న్యూస్)** అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరమయ్యగారి సాయి రెడ్డి ఆధ్వర్యంలో ఆర్గాన్ డొనేషన్ వనపర్తి జిల్లా ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా అవయవాలను డొనేషన్ సంబంధించిన రిజిస్ట్రేషన్ ఘనంగా జరిగింది. ఎక్కడ లేని విధంగా మన వనపర్తి జిల్లా లో కళ్ళు 64 అవయవాలు 62 అమ్మ నేత్ర అవయవ మరియు శారీర దాన ప్రమోటర్ల సంస్థ వారి సౌజన్యతో స్వచ్ఛందంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శివకుమార్, రాజేష్, శివ పాల్గొన్నారు.

## చింతకాని మండల కేంద్రంలో సీఎం కప్ గేమ్స్ లో టార్చి ర్యాలీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :సీఎం కప్ గేమ్స్ లో భాగంగా...
చింతకాని గ్రామంలో టార్చి ర్యాలీ ప్రారంభోత్సవం జరిగింది.
ఈ ర్యాలీలో చింతకాని గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ యొక్క క్రీడా సంబరాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనే విధంగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు.
జరిగిన ఈ టార్చర్ ర్యాలీలో చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్, చింతకాని తహసీల్దార్ బాబ్జి,హై స్కూల్ హెచ్ఎం, క్రీడాకారులు క్రీడా అభిమానులు గ్రామ పెద్దలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పొంగులేటి ఇంట ఆత్మీయ 'మాధురి'యం..!

- స్వరాజ్యమ్మ... శ్యామలమ్మల పర్యవేక్షణలో పసందైన వంటకం!



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** అధికార హోదా కన్నా ఆత్మీయతకే పెద్దపీట వేస్తోంది తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసం. సంక్రాంతి పండుగ అంటే కేవలం వేడుక మాత్రమే కాదు, తోటి మనుషుల నోరు తీపి చేయడమే అసలైన పండుగ అని చాటుతున్నారు ఆయన సతీమణి మాధురి. ప్రతీ ఏటా తమను నమ్ముకున్న వారికి రుచికరమైన పిండివంటలు అందించే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు.
– అమ్మ... అత్తమ్మల పర్యవేక్షణలో.. ఆప్యాయత వడ్డన
ఈసారి పిండివంటల తయారీలో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. తన అత్తమ్మ స్వరాజ్యమ్మ... అమ్మ శ్యామలమ్మల పర్యవేక్షణలో ఈ వంటలను సిద్ధం చేయిస్తున్నారు. కుటుంబంలోని ఈ ఇద్దరు పెద్దల సమక్షంలో... పాతకాలపు రుచులు ఉట్టిపడేలా వంటశాల సందడిగా మారింది. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చి... మరీ ముఖ్యంగా ఇంట్లోని పెద్దల మార్గనిర్దేశంలో ఈ వంటకాలు చేయించడం విశేషం.
– ఘుమఘుమలాడే పసందైన రుచులు
ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రస్తుతం ఓ పెద్ద వంటిల్లులా మారిపోయింది. నేతి అరిసెలు.... ఫ్లవర్ బాదుషాలు... మిక్చర్... నెలవంకలు వంటి నోరూరించే రుచులు అక్కడ సిద్ధమవుతున్నాయి. "మా కోసం నిరంతరం శ్రమించే సిబ్బంది కూడా మా కుటుంబ సభ్యులే" అని మాధురి పేర్కొన్నారు. బయట కొన్న స్వీట్ల కంటే తమ చేతులతో చేసి పెట్టే వంటకాల్లోనే నిజమైన ప్రేమ ఉంటుందని ఆమె నమ్మకం.
– ఏడాది పొడవునా పంచే అనురాగం
పొంగులేటి కుటుంబానికి పదిమందితో ప్రేమను పంచుకోవడం ఎప్పటి నుంచో ఉన్న అలవాటు. వేసవిలో ఆవకాయ పచ్చడి... ప్రతీ సంక్రాంతి పండుగ వేళ పిండివంటలు పంపడం ఆ కుటుంబానికి ఒక ఆచారంగా మారిపోయింది. ఎన్ని పనులున్నా... తమను నమ్ముకున్న మనుషులను గౌరవించే ఈ సంస్కృతి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందరి హృదయాలను హత్తుకుంటోంది.

# 69వ ఎస్ జి ఎఫ్ అండర్17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు...

- రెండో రోజు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 08,**తెలంగాణ రాష్ట్రంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ అండర్17 బాలుర జాతీయ కబడ్డీ పోటీల్లో భాగంగా గురువారం జరిగిన రెండో రోజు మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగి క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయి విద్యా సంస్థల జట్లు అత్యంత పోటీతత్వంతో తలపడుతూ విజయం కోసం హోరాహోరీగా పోరాడాయి.
ఉదయం సెషన్‌లో మధ్యప్రదేశ్ 5040తో పంజాబ్ పై, విద్యాభారతి 5540తో కేవీఎస్‌పై, ఒడిశా 5243తో చండీగఢ్‌పై గెలుపు సాధించాయి. ఆంధ్రప్రదేశ్ 7043తో త్రిపురపై ఘన విజయం సాధించగా, పుదుచ్చేరి 6046 తో సీఐఎస్‌సీఈను మట్టికరిపించింది. తెలంగాణ జట్టు 4640తో తమిళనాడుపై విజయం సాధించగా, కర్ణాటక 4035తో ఢిల్లీని, మహారాష్ట్ర 4134తో హిమాచల్ ప్రదేశ్‌ను ఓడించాయి. రాజస్థాన్ జట్టు 3422 తేడాతో ఉత్తరాఖండ్‌పై గెలుపొందింది.
మధ్యాహ్నం సెషన్‌లో హర్యానా 7125తో కేవీఎస్‌పై ఆధిపత్యం చూపింది. మధ్యప్రదేశ్ 5235తో ఎన్వీఎస్‌ను, మణిపూర్ 4934తో జార్ఖండ్‌ను, సీబీఎస్ఈ 3935తో పశ్చిమ బెంగాల్‌ను ఓడించాయి. గుజరాత్ 3832తో జమ్మూ & కాశ్మీర్‌పై, కేరళ 3935తో సీబీఎస్ఈ వెల్ఫేర్‌పై గెలుపొందాయి. ఉత్తరప్రదేశ్ 3432తో ఛత్తీస్‌గఢ్‌పై విజయం సాధించగా, విద్యాభారతి 4938తో అస్సాం, పంజాబ్ 5934తో ఎన్వీఎస్‌పై ఘన విజయాలు సాధించాయి.
రెండో రోజు మ్యాచ్‌లలో ఆటగాళ్లు ప్రదర్శించిన శక్తి, నైపుణ్యం, వ్యూహాత్మక ఆటతీరు ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. నిర్వాహకులు తెలిపారు, రాబోయే రోజుల్లో పోటీలు మరింత ఉత్కంఠభరితంగా కొనసాగనున్నాయి.

## మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణ పనులు ఫిబ్రవరి 15 నాటికి పూర్తి.....



- రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్
- మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణకు 155 కోట్ల 30 లక్షలు మంజూరు
- మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణ పనులను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి – 09:**మిర్చి మార్కెట్ యార్డ్ మొదటి దశ ఆధునీకరణ పనులు ఫిబ్రవరి 15 నాటికి పూర్తి చేయాలని వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ తెలిపారు.
ఖమ్మం లోని మిర్చి మార్కెట్ యార్డ్ లో చేపట్టిన ఆధునీకరణ పనులను గురువారం వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణలో భాగంగా రాబోయే మార్కెటింగ్ సీజన్ లో మిర్చి తరలింపుకు అనుకూలంగా ఉండేందుకు అవసరమైన అదనపు మార్కెట్ షెడ్స్, ఇతర స్ట్రక్చర్ల నిర్మాణ పనులను ఫిబ్రవరి 15 వరకు పూర్తి చేయాలని అన్నారు.
రైతులు మార్కెట్ యార్డ్ లోకి రాగానే మంచి అనుభూతి పొందాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అన్ని వసతుల కల్పన ఉండాలన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ లలో ఆరోజు ధర ఎల్ఇడి స్క్రీన్లలో ప్రదర్శించాలన్నారు. ఏజెంట్, ట్రేడర్, రైతులకు లాభసాటి గా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచి గ్రేడ్ కు మంచి రేట్ రావాలన్నారు.
ప్రవేశం వద్దనే ఏ లాట్ కి వెళ్ళాలి, ఎంత టైం పడుతుంది, స్లాట్ బుకింగ్, రష్ గురించి రైతుకు పూర్తి సమాచారం ఉండాలన్నారు. రైతు దర్జాగా వచ్చి, స్లాట్ బుకింగ్ చేసుకొని, ధర కూడా పారదర్శకంగా పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. మార్కెట్లో సిసి టివి కెమెరా ల ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులు రాత్రి బస చేస్తే, అందుకు తగ్గట్టు అన్ని వసతుల కల్పన చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, క్యాంటీన్, సోలార్ పవర్, వేయింగ్ బ్రిడ్జ్ ల ఏర్పాట్లు ఉండాలన్నారు. హార్టికల్చర్ అధికారితో తక్కువ నిర్వహణ, ఆకర్షణీయం, నీడనిచ్చే మొక్కల పెంపకం చేపట్టాలన్నారు.
జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మంలోని మిర్చి యాడ్ ఆధునీకరణ కోసం ప్రభుత్వం 155 కోట్ల 30 లక్షల రూపాయలను కేటాయించిందని, ఆధునీకరణ పనులను రెండు దశలలో చేపట్టాలని నిర్ణయించామని, మొదటి దశలో 114 కోట్ల 96 లక్షల రూపాయలతో పనులు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.
మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణలో భాగంగా 7 షెడ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ చేసి 5 షెడ్లను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మార్కెట్ యార్డు వద్ద అవసరమైన టాయిలెట్స్, ఓవర్ హెడ్ ట్యాంక్, ఆర్ఓ ప్లాంట్, సంపు, పంప్ రూమ్, ప్రహరీ గోడ, హై మాస్ లైటింగ్, అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఫైర్ ఫైటింగ్ పైప్స్ వేసే పనులు జరుగుతున్నాయని, ప్రభుత్వం ఇప్పటి వరకు 39 కోట్ల 41 లక్షల రూపాయలు ఖర్చు చేసిందని అన్నారు.
ప్రస్తుతం సాగవుతున్న మిర్చి పంట మార్కెట్ కు వచ్చే సమయానికి వినియోగించుకునే విధంగా మార్కెట్ షెడ్లు, ఇతర స్ట్రక్చర్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.
ఇట్టి తనిఖీల సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు.....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అర్హులైన దివ్యాంగులకు పారదర్శకంగా సదరం సర్టిఫికెట్ జారీ
- బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి కట్టుదిట్టమైన చర్యలు
- అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి –09:**
జిల్లాలో దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా నెలరోజులు ఆలస్యంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా యంత్రాంగం ముందంజలో ఉంటుందని అన్నారు. దివ్యాంగుల వివాహ ప్రోత్సాహకం సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, జిల్లాలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన దివ్యాంగ జంటలకు సంబంధిత వివాహ ప్రోత్సాహకం త్వరగా అందేలా చూడాలని అన్నారు. స్కాలర్ షిప్, దివ్యాంగులకు అవసరమైన పరికరాల పంపిణీలో లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.
అర్హులైన దివ్యాంగులందరికి పారదర్శకంగా సదరం సర్టిఫికెట్ అందించేలా చర్యలు తీసుకున్నామని, అర్హులకు అందేలా సదరం సర్టిఫికెట్ జారీ అంశాన్ని ర్యాండంగా చెక్ చేస్తామని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో కంటి చూపు సమస్య వల్ల బిడ్డను పాఠశాలకు పంపడం లేదని ఒక దరఖాస్తు వచ్చిందని, ఖమ్మం జిల్లాలో కంటిచూపు సమస్య ఉన్న పిల్లల కోసం ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, త్వరలోనే దీనిని ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. వీధి వ్యాపారాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులలో దివ్యాంగులకు 5 శాతం అమలు అయ్యేలా చర్యలు చేపట్టామని అన్నారు. దివ్యాంగులకు ఆత్మ గౌరవ భవనం మంత్రి అనుమతితో త్వరలో భూ కేటాయింపులు చేస్తామని అన్నారు.
నూతన మీ–సేవా కేంద్రాల ఏర్పాటులో దివ్యాంగులకు 5 శాతం అందేలా చూస్తామని, కేంద్ర ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను కూడా పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.
హైదరాబాద్ కలెక్టర్ గా పని చేస్తున్న సమయంలో తాను బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేశానని అన్నారు. ఖమ్మం జిల్లాలో కూడా నిబంధనల ప్రకారం బ్యాక్ లాగ్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని అన్నారు. దివ్యాంగ క్రీడా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.
దివ్యాంగ ఉద్యోగుల సంఘం ప్రతినిదులు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ఆత్మ గౌరవం భవనం కేటాయింపు చేయాలని అన్నారు. దివ్యాంగులకు రవాణా నిమిత్తం వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ జారీ లో సమస్యలు రాకుండా చూడాలని కోరారు. విద్యా శాఖలో నూతనంగా ప్రారంభించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా పని చేస్తుందని, దీనిని అద్భుతంగా రూపొందించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి ఆటల పోటీలలో పాల్గొని మొదటి, రెండవ స్థానంలో నిలిచిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేసి దివ్యాంగులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి విజేత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ. డా. వేణుమాధవ్, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సఫ్రీన్, దివ్యాంగ సంఘ ప్రతినిధులు, స్వచ్ఛంధ సంఘ సభ్యులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా జిపిఓల జాయింట్ సెక్రెటరీగా షేక్ లాల్ జాన్ పాషా



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం నాగులవంచ జిపిఓ షేక్ లాల్ జాన్ పాషా ను జిల్లా జాయింట్ సెక్రెటరీగా ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా జిపిఓ షేక్ లాల్ జాన్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా జాయింట్ సెక్రెటరీగా ఎన్నుకున్న నాతోటి జిపిఓ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. చింతకాని మండల జీపీఓలు షేక్ షేక్ లాల్ జాన్ పాషా అభినందించారు.

## TGPO ఖమ్మం జిల్లా సంఘంలో చింతకాని మండలం జిపిఓలకి చోటు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**
1) జిల్లా ఉపాధ్యక్షుడు= సంపత్ కుమార్ గారు
2) జిల్లా జాయింట్ సెక్రెటరీ = షేక్ లాల్ జాన్ పాషా
3) మహిళా డివిజన్ అధ్యక్షురాలు= లక్ష్మీ ప్రసన్న
4) డివిజన్ జాయింట్ సెక్రెటరీ = షేక్ ఉద్దండు సాహెబ్
5) మహిళా సహాయ కార్యదర్శి= విజయలక్ష్మి
6) ఈసీ మెంబర్ = ఎం చంద్రకళ గారు వీరిని ౹తూా ఖమ్మం జిల్లా తరఫున ఎన్నుకోవడం జరిగింది కావున అందరికీ హృదయపూర్వక అభినందన తెలియజేస్తున్నాము .

## పొద్దుటూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో అంగన్వాడి స్కూల్ పిల్లలకు యూనిఫామ్. పంపిణీ చేసిన సర్పంచ్ మొగిలి కృష్ణయ్య.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ప్రొద్దుటూరు గ్రామంలో ఎస్సీ కాలనీలోని అంగన్వాడి స్కూల్లో ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య అంగన్వాడి చిన్నారులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న స్కూల్ యూనిఫామ్ ను అందిస్తున్న దృశ్యం ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్రీ నిర్మల శ్రీ సులోచన శ్రీ ఉమామహేశ్వరి ఆశా కార్యకర్తలు స్కూలు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వికసిత్ భారత్ సాధనలో ప్రవాసీ భారతీయుల పాత్ర

**హైదరాబాద్** : 09 జనవరి 1915న ప్రవాసీ భారతీయుడైన మహాత్మాగాంధీ దక్షిణ ఆఫ్రికా నుంచి తిరిగి తన జన్మ భూమికి చేరిన రోజుకు గుర్తుగా ప్రతి ఏట 09 జనవరిన "ప్రవాసీ భారతీయుల దినోత్సవం లేదా ప్రవాసీ భారతీయ దివస్ లేదా నాన్-రెసిడెంట్ ఇండియన్స్ డే"గా 2003 నుంచి పాటించడం జరుతున్నది. ప్రవాసీ భారతీయుల నైపుణ్యాలు, మేధస్సు, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం, సంపదలను తమ జన్మభూమి అభివృద్ధికి వినియోగించడాన్ని ప్రోత్సహించడం, ప్రవాసాలను సాదరంగా ఆహ్వానించడం, భారత అభివృద్ధికి కృషి చేసిన ప్రవాసీలను సన్మానించడం లాంటి అంశాలను చర్చించే వేదికగా ప్రవాసీ భారతీయుల దినోత్సవం ఉపయోగపడుతున్నది. ప్రవాసీ భారతీయ దివస్ నేపథ్యంలో న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రిత్వ శాఖ "వికసిత్ భారత్ సాధనకు ప్రవాసీ భారతీయుల పాత్ర" అనబడే ప్రత్యేక సదస్సును నిర్వహించడం కూడా కొనసాగుతున్నది. ప్రవాసీ భారతీయులతో పాటు భారతీయ మూలాలు కలిగిన వ్యక్తులు (పరసన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్, పిఐఓ) కూడా భారత దేశంలో పెట్టుబడులు పెట్టి దేశాభివృద్ధికి చేయూతనివ్వడం నిరంతరం కొనసాగాలని ప్రభుత్వం, పౌర సమాజం కోరుకుంటున్నది. సంస్కృతులు, వాణిజ్యం, టెక్నాలజీ, ఇన్నొవేషన్, సృజన మెండుగా ఉన్న దేశభక్తి కలిగిన ప్రవాసీ భారతీయులు 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు దోహదపడాలనే సదుద్దేశంతో ఎన్ఆర్ఐలను ప్రోత్సహిస్తూ రెడ్ కార్పెట్ ఆహ్వానం పలుకుతోంది. 2024 వివరాల ప్రకారం, 15 మిలియన్ల ప్రవాసీ భారతీయులు, మరో 20 మిలియన్ల భారత మూలాలు కలిగిన పిఐఓలు పలు అభివృద్ధి చెందిన దేశాల్లో స్థిరపడి ఉన్నారు. అత్యధిక ప్రవాసీ భారతీయులు కలిగిన దేశంగా అమెరికా ప్రసిద్ధిగాంచింది. అమెరికాలో 44.6 లక్షలు, యూఏఈలో 35 లక్షలు, మలేసియాలా 29.14 లక్షలు, కెనడాలో 28.76 లక్షలు, సౌథీ అరేబియాలా 24.64 లక్షల ప్రవాసీ భారతీయులు ఉన్నారని తెలుస్తున్నది. 'మేధో వలస' లేదా 'బ్రెయిన్ డ్రేయిన్' అనబడే పదాన్ని తొలిసారి యూకెలో 1960లో ప్రయోగించారు. నైపుణ్యం, ఉన్నత విద్య ప్రమాణాలు కలిగిన యువత ఉన్నత భవితకు తమ దేశాన్ని వదిలి అభివృద్ధి చెందిన దేశాలకు వలస పోవడాన్ని 'మేధో వలస లేదా హూమన్ క్యాపిటల్ ఫ్లైట్' అని అంటున్నారు. అభివృద్ధి చెందుతున్న యువభారతం నుంచి ఆకర్షణీయ వేతనాలు, ఉద్యోగ అవకాశాలు, ఉన్నత ప్రమాణాలు కలిగిన యూనివర్సిటీల విద్యా బోధనలు, అత్యాధునిక శాస్త్ర సాంకేతిక పరిశోధనలకు అవకాశాలు, ఉత్తమ జీవనశైలి, సులభ వీసా విధానాలు, రూపాయి విలువ పతనం, రాజకీయ స్థిరత్వం లాంటి కారణాలతో భారత యువత లక్షల సంఖ్యలో ప్రతి ఏట అభివృద్ధి చెందిన దేశాలకు వలస పోవడం, అక్కడే స్థిరపడి ప్రవాసీ భారతీయులుగా మారడం జరుగుతోంది. ఉన్నత విద్యకు మాత్రమే కాకుండా నైపుణ్యం, సృజనశీల మేధస్సు కలిగిన వ్యక్తులు కూడా విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడడం కూడా కొనసాగుతున్నాయి. భారత్‌లో విద్యా ప్రమాణాలు తగ్గడం, పరిశోధనాలయాల కొరత, నిరుద్యోగం, వేతన వ్యత్యాసాలు, రాజకీయ అస్థిరత్వం, జీవనశైలి ప్రమాణాలు తగ్గడం, ఆర్థిక అవకాశాలు మూతపడడం లాంటి కారణాలు కూడా యువత విదేశీ పయనాలకు దోహదపడుతున్నాయి. అమెరికాలో 12 శాతం శాస్త్రవేత్తలు, 38 శాతం వైద్యులు, 36 శాతం నాసా ఉద్యోగులు ప్రవాసీ భారతీయులే అని తెలిసి ఆశ్చర్యపోతున్నాం. అంతే కాకుండా మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల్లో 34 శాతం, ఐబిఎంలో 28 శాతం, ఇంటెల్‌లో 17 శాతం, గూగుల్‌లో 12 శాతం ఉద్యోగులు ప్రవాసీ భారతీయులే అని తెలుసుకోవాలి. మేధో వలసలో ప్రథమ స్థానం భారత్ చేజిక్కించుకుంది. 2022 ఏడాదిలో 7.7 లక్షల యువత విద్య కోసం విదేశాలకు వెళు తున్నారు. 2024లో దాదాపు 1.8 మిలియన్ల భారతీయ యువత చదువుల నిమిత్తం విమానయానం చేసారని తెలుస్తున్నది. 2014 నుంచి నేటి వరకు 23,000 మిలియనీర్లు భారత్‌ను వదిలి విదేశాలకు వెళ్లి స్థిరపడ్డారు. మేధో వలసను తగ్గించడానికి మన యూనివర్సిటీ విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయి వరకు పెంచడం, తిరిగి వచ్చే ప్రవాసీ భారతీయులకు పన్ను రాయితీలను ఇవ్వడం, పేటెంట్ పొందే వారికి పన్నులు తగ్గించడం లాంటివని

కల్పించాలని సూచిస్తున్నారు. భారత దేశ అమూల్య వనరు అయిన మేధావులు, నైపుణ్యం కలిగిన టెక్నోక్రాట్లు, ప్రొఫెషనల్స్ దేశాన్ని వదిలి వెళ్లడం జన్మభూమికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్నది. అదే విధంగా నిరంతరం మేధో వలస కొనసాగితే దేశ సామాజిక-ఆర్థిక సమగ్రాభివృద్ధికి తీవ్రమైన విఘాతం కలుగుతుందని తెలుసుకోవాలి. మేధో వలస వల్ల స్వదేశంలో ఇన్నొవేషన్, పరిశోధనలు, సుస్థిరాభివృద్ధి కుంటుపడుతుంది. మేధో వనరు వలస వల్ల దేశానికి కొంత ఆర్థిక చేయూత లభిస్తే అది కొంత వరకు ఊరటను ఇస్తుంది. ఒక మొక్కను నాటి, సకల పరిచర్యలు చేసి, నీరు పోసి, ఎరువు వేసి పెంచిన తర్వాత పండ్లు లభించే స్థాయిలో దానిని మరోకరు ఇవ్వడం ఎంత బాధను కలిగిస్తుందో అంతే నష్టాన్ని మేధో వలస కూడా జన్మభూమికి చేస్తుందని తెలుసుకోవాలి. మేధో వలస వల్ల అభివృద్ధి చెందిన దేశాలకుపెట్టుబడి పెట్టకుండానే 'రెడీ టు యూజ్ స్కిల్డ్ యూత్' ఉచితంగా లభిస్తున్నది.నేటి ప్రవాసీ భారతీయ దినం వేదిక భారత దేశానికి, ప్రవాసీ భారతీయులకు మధ్య వారధిగా నిలవాలని, ప్రవాసీ పౌర సమాజం తిరిగి తమ దేశంలో మేధోపరమైన, ఆర్థికపరమైన పెట్టుబడులు పెట్టి భారతాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేర్చడానికి తమ వంతు కృషి చేయాలని కోరుకుందాం. మన ప్రవాసీలను ప్రేమతో ఆలింగనం చేసుకుందాం.

# ఓటు బ్యాంకులుగా ప్రవాస భారతీయులు

**హైదరాబాద్** : ఒకనాడు ఉన్నత విద్య అనంతరం మోహన్ దాస్ కరమ్ చాంద్ గాంధీ దక్షిణా ఆఫ్రికా వెళ్లి న్యాయ వాద వృత్తి చెప్పట్టేలా చేసింది. 1893 లో దక్షిణాఫ్రికాకు వెళ్ళిన మహాత్మా గాంధీ, దేశం బానిస రాజుల చేతిలో మగ్గి పోతుంది అనే వాస్తవాన్ని గ్రహించి, 9 జనవరి 1915 న దక్షిణాఫ్రికా నుంచి భారత దేశానికి జాతిపిత మహాత్మాగాంధీ తిరిగి వచ్చిన దినం సందర్భంగా, మహాత్ముడు ప్రవాసీ నాయకుడే అనే భావనతో, ప్రవాస భారతీయుల దినోత్సవము జనవరి 9 న జరుపుకొన బడుతున్నది. భారతదేశ అభివృద్ధికి విదేశీ భారతీయ వర్గాల సహకారాన్ని గుర్తించడానికి భారతదేశపు రిపబ్లిక్ ద్వారా జనవరి 9 న ఏటా జరిగే వేడుక రోజు. ఎల్.ఎమ్. సింగ్వి నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ జనవరి 2002 లో ఈ దినోత్సవాన్ని సిఫారసు చేసింది. 2003 నుండి ప్రతి సంవత్సరం జనవరి 9 న ప్రవాస భారతీయుల దినోత్సవాన్ని జరుపు తున్నారు. భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమాఖ్య, భారత పరిశ్రమల సమాఖ్య మరియు నార్త్ ఈస్టర్న్ రీజియన్ యొక్క అభివృద్ధి మంత్రిత్వ శాఖ చేత స్పాన్సర్ చేయబడింది. దేశం యావత్తు ప్రవాసీ భారతీయ దివస్ పేరిట ఎన్నో కార్యక్రమంలో నిర్వహిస్తూ వస్తున్నది భారత ప్రభుత్వం. వివిధ దేశాల్లో భారత సంతతి వారు అందరూ కలిసి దాదాపు 3కోట్ల వరకూ వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. మాతృ దేశ అభివృద్ధికి ఎందరో దేశాభిమానంతో విశేష కృషి చేస్తున్నారు. నేడు భారత జాతి ప్రగతిలో ప్రవాస భారతీయుల భాగస్వామ్యం చిరస్మరణీయం. ప్రవాస భారతీయుల దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రశంసనీయమైన కృషి చేసిన ప్రవాస భారతీయులకు భారతదేశ వృద్ధిలో ప్రవాసి భారతీయుల పాత్రను అభినందించడానికి, వారిలో అసాధారణమైన యోగ్యత కలిగిన వ్యక్తులకు, భారత రాష్ట్రపతి ప్రతిష్టాత్మక ప్రవాసీ భారతీయ సమ్మాన్ పురస్కా రాలను ప్రతి సంవత్సరం అందజేస్తారు. మానవ జాతి పరిణామ క్రమంలో వలస ఒక ముఖ్యమైన మార్గం, విశ్వ వ్యాపితంగా నా భారతావని అనే స్వామి వివేకానందుల మాటలను నిజం చేస్తూ భారతీయ మూలాలు లేని మనుషులు లేరు. ఈ దేశంలో అని ప్రపంచ దేశాల్లో ఒక్క దేశాన్ని కూడా చూపించ లేము. భారతీయుల మేధాశక్తి ఒక దశలో వలస పోయింది అనకుండ మేధో వలస అనే పరిస్థితి వచ్చింది. చదువు మేధా సంపత్తి వైట్ కాలర్ ఉద్యో గాల పేరిట యూరోప్ వైపు వల సలు జరిగితే, అపార కండర బలం ఉండి శ్రామికులుగా గల్ఫ్ దేశాలకు నిరక్షరాసులైన కార్మిక వర్గం విస్తృత స్థాయిలో వలసలు జరిగాయి. వలసల ప్రక్రియ భారత జాతి వికాసానికి గణనీయమైన బాటలు పరిచింది. వ్యక్తి గత అభివృద్ధితో పాటు దేశాభివృద్ధి శరవేగంగా జరగడం ప్రారంభ మైంది. 90వ దశకంలో వచ్చిన ఆర్థిక సరళీకరణ, ప్రపంచీ కరణ విధానాలు కూడా కొంత అభివృధికి దోహద పడ్డాయి. ఈ వలసలకు అభివృద్ధికి గల ప్రముఖమైన సంబంధాన్ని కాదనలేము, విస్మరించలేము. కానీ ఈ ప్రవాసీ భారతీయ దివస్ బడా పారిశ్రామిక వేత్తల పెట్టుబడిని ఆహ్వానించే ఒక సంపన్నుల కార్య స్థలంగా రూపు దిద్దు కొన్నదే కానీ, శ్రమ జీవులను ఒక్క తాటికి తీసుకొచ్చే శ్రమైక జీవన సౌందర్యాన్ని ఒక వేదికపై ఆవిష్కరించ లేక పోయింది. ఈ వలసలను విస్తృత కోణంలో అర్థం చేసుకో గలిగితే ప్రతి ఒక్కరి ప్రయోజనాలు నెరవేరుతాయి, సమిష్టి ప్రయోజనాలు మెరుగు పడుతాయి. ఒక వైపు ప్రపంచం ఒక కుగ్రామం అయినా నేడు సంపన్న పాశ్చాత్య దేశాల భారతీయుల సేవలు ఇంకా అవసరమైన దేశాలు స్థిర నివాసం ఏర్పరుచు కొనుట కోసం ఎన్నో రాయితీ ప్రయోజనాలు వలస మార్గాలను సులభతరం చేశాయి. అనేక దేశాలలో ప్రవాస భారతీ యులు అక్కడి దేశపు చట్ట సభల్లో ప్రముఖమైన స్థానాల్ని కైవసం చేసు కుంటున్నారు. మరో వైపు ఈ గల్ఫ్ దేశాలకు పెద్ద సంఖ్యలో మన దేశం నుండి కార్మికుల వలసలు 1970 నుండి మొదలై, నేటికీ కొనసాగు తున్నాయి. వీరి ఆర్జన మొత్తం ఈ దేశానికి పంపుతున్న... ఆర్థిక సైనికులైన గల్ఫ్ వలస కార్మికుల వలస జీవితాల్లో గణనీయమైన మార్పు రావాల్సి ఉంది. కార్మికులుగా వలస వెళ్లిన వీరు తిరిగి కుటుంబాన్ని కలవాలి అంటే అది ఒక గొప్ప విజయమే, ఇట్టి కార్మికులు గల్ఫ్ నుండి 48 డిగ్రీల పై ఉండే అధిక ఉష్ణోగ్రతలో తమ రక్తాన్ని చెమట చుక్కలుగా, ఆపై విదేశీ మారకంగా మార్చి పంపుతున్న క్రమంలో, విదేశీ మారకంతో క్రూడాయిల్, పెట్రోల్ వంటివి కొనడానికి ఉపయోగ పడుతున్నాయి. కార్మికుడిగా వెళ్లి ఎన్నో వ్యాపారాల్లో ఉన్నత స్థాయి అందుకున్న మన భారతీయ గల్ఫ్ ప్రవాసీలు, ప్రవాసీ భారతీయ దివస్ లో ప్రవాసీ సమ్మాన్ అవార్డు అందుకోలేక పోతున్న అంశమే

బాధాకరం. టాక్స్‌ల రూపంలో అందుకుంటున్న ప్రభుత్వాలు, వారి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి విధాన పరమైన నిర్ణయాలు తీసుకున్న దాఖలాలే లేక పోగా... వారిని ఓటు బ్యాంక్ గా మార్చు కుంటూ, ఆచరణకు నోచులోని హామీలతో కాలం వెళ్లదీవడం అత్యంత శోచనీయం. గల్ఫ్ వలస కార్మికులకు కనీస ప్రాతినిథ్యం లేని, ప్రవాసీ భారతీయ దివస్ ను "మజ్దూర్ ప్రవాసీ భారతీయ దివస్" గా మార్చాలని దశాబ్దానికి పైగా ప్రవాసుల సంక్షేమ వేదిక అధ్యక్షులు మంద భీం రెడ్డి నిరంతరం కార్మికుల హక్కులకోసం అవిశ్రాంతంగా పోరాడుతూనే ఉన్నారు. కార్మికుల జీవిత భీమా, ఆరోగ్య సంరక్షణ, మృత ధన సహాయం, పునరావాసం పునరేకీకరణ, నైపుణ్యంతో తిరిగి వచ్చిన కార్మికులకు తోడ్పాటు, ప్రధానంగా గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, అప్పుడే ప్రవాసీ ల కృషికి గుర్తింపు ఇచ్చి నట్లు అవుతుందని ప్రవాసీ లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికి పండ్ల అభిప్రాయ పడు తున్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు ఇంకా ఆలస్యం...

**విజయవాడ, జనవరి 8,**
తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. మున్సిపల్ ఎన్నికలకు అంతా రెడీ అవుతోంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు కసరత్తు జరుగుతోంది. ఇదే టైమ్‌లో ఏపీలో కూడా లోకల్ బాడీ, మున్సిపల్ ఎలక్షన్స్‌కు వేగంగా అడుగులు పడ్డాయి. ఈ జనవరిలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు స్టేట్ ఈజీ సిద్ధమైంది.వార్డుల విభజన, ఓటర్ల జాబితా తయారీ స్పీడప్ చేసింది. కూటమి పార్టీలు కూడా ఎన్నికల వ్యూహాల్లో బిజీగా అయిపోయాయి. కట్ చేస్తే ఏపీలో లోకల్ బాడీ ఎన్నికలు, మున్సిపల్ పోల్స్ ఇప్పట్లో జరిగే పరిస్థితి లేదన్న టాక్ బయలుదేరింది. ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఏప్రిల్‌లో ముగుస్తుంది.మార్చిలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. కానీ అంతలోపే జనగణన స్టార్ట్ అవుతుంది. దీంతో పంచాయితీల విలీనం, విభజన..సేమ్‌టైమ్ మున్సిపాలిటీల విలీనం, విభజనకు అవకాశం లేకుండా పోతోంది. దీంతో ఏపీలో మున్సిపల్ ఎన్నికలు ఆలస్యం అవుతాయని అంటున్నారు.లేటెస్ట్ డెవలప్‌మెంట్ ప్రకారం జనగణన తర్వాతే ఏపీలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందట. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కూడా మున్సిపల్ ఎన్నికలపై స్పష్టత ఇచ్చేశారు. ఈ ఏడాది కేంద్రం జనగణన నిర్వహిస్తోంది. ఈ ప్రాసెస్ అంతా పూర్తి కావడానికి కనీసం ఆరు ఏడు నెలలు పడుతుందట.జనగణన మొత్తం పూర్తి అయి.. ఓ క్లారిటీ రావాలంటే ఏడాది సమయం పక్కా పడుతుందని..2026 డిసెంబర్ వరకు జనగణన మొత్తం పూర్తవుతుందని భావిస్తున్నారట. దాంతో జనగణన కంప్లీట్ అయ్యాకే ఆ వివరాలు అన్నీ చూసుకుని కొత్త డేటా ప్రకారం ఎన్నికలు పెట్టాలనేది కూటమి ప్రభుత్వం ఆలోచనగా చెబుతున్నారు. 2027 స్టార్టింగ్‌లో లోకల్ బాడీస్, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ఉందట ఏపీ సర్కార్.ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర 2011 జనాభా లెక్కల వివరాలే ఉన్నాయి. ఆ తర్వాత అయితే




2021లో కరోనా కారణంగా జనగణన జరగలేదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం జనగణనను చేయాలని డిసైడ్ అయింది. దీంతో ఏపీలో ఎన్నికలు వాయిదా పడతాయని అంటున్నారు. కొత్త లెక్కలతో సామాజిక సమీకరణలు కూడా చూసుకుని పూర్తి సమాచారంతో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా రిజర్వేషన్ కూర్పు చేస్తారని చర్చ జరుగుతోంది.ఇక మార్చితో మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల పాలక వర్గం గడువు ముగుస్తుంది. దాంతో పాలక మండళ్లు రద్దు అవుతాయి. అయితే తొమ్మిది నెలల నుంచి ఏడాది దాకా ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలోనే లోకల్ బాడీస్ పాలన సాగుతుందని అంటున్నారు. ఇక విజయవాడని గ్రేటర్‌గా మార్చాలనే ప్రతిపాదన ఉందట. తిరుపతి కార్పొరేషన్‌ను కూడా గ్రేటర్‌గా చేసే ఆలోచన ఉందంటున్నారు.ఈ డిమాండ్లపై కూడా జనగణన లెక్కలు వచ్చాక.. 2027లోనే ఓ అంచనాకు వస్తారని అంటున్నారు. ఫైనల్‌గా ఈ ఏడాదిలో మున్సిపల్ ఎన్నికలు అయితే ఉండవంటున్నారు. దాంతో ఇటు కూటమి పార్టీలకు..ఇటు వైసీపీకి స్థానిక వ్యూహాలు రచించేందుకు ఇంకో ఏడాది టైమ్ దొరికినట్లు అయింది.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జనగణన తరువాత ఉంటుందని సంకేతాలు ఇచ్చారు. దీంతో ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది జరిగే అవకాశం లేదని ప్రచారం మొదలైంది. 2027 ప్రథమార్థంలో జరుగుతాయని టాక్ నడుస్తోంది. కొద్దిరోజుల కిందట రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నీలం సాహ్ని స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సన్నాహాలు ప్రారంభించారు. కానీ ఇప్పుడు జనగణన తెరపైకి రావడంతో.. అది పూర్తయిన తర్వాతే ఎన్నికలు అని స్పష్టమవుతోంది.

లి 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ముందుగా పంచాయితీ ఎన్నికలు జరగగా.. తరువాత మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. చివరిగా మండల, జిల్లా ప్రాదేశికాలకు సంబంధించి ఎన్నికలు నిర్వహించారు.లి పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ఫిబ్రవరితో గడువు ముగియనుంది. అయితే ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించి.. తరువాత మిగతా ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది ప్రభుత్వం.లి మార్చి వరకు మున్సిపాలిటీలతోపాటు కార్పొరేషన్లకు గడువు ఉంది. జిల్లా పరిషత్తులకు అయితే జూన్ వరకు గడువు ఉంది.లి ఏప్రిల్ నుంచి జనగణన ప్రారంభం కానుంది. అది కొలిక్కి రావాలంటే ఈ ఏడాది డిసెంబర్ పడుతుంది. అందుకే కొత్త జనాభా లెక్కల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలి అనుకుంటే 2027 వరకు ఆగాల్సిందే.

లి ప్రస్తుత జనాభా లెక్కలు 2011 వరకు మాత్రమే ఉన్నాయి.. ప్రతి పది సంవత్సరాలకు జరగాల్సిన జనగణన 2021లో కరోనా కారణంగా జరగలేదు. అందుకే ఇప్పుడు జనగణన పూర్తి చేసే పనిలో ఉంది కేంద్ర ప్రభుత్వం. ఒకవేళ పాత జనాభా లెక్కల ప్రకారం ఎన్నికలకు నిర్వహించాలి అంటే ముందుగా పంచాయతీలను పూర్తి చేస్తారు.లి అయితే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర ఆర్థిక సంఘం నిధులతో పాటు ప్రత్యేక నిధులు వర్తించవు. అదే జరిగితే గ్రామాల్లో మౌలిక వసతులు నిలిచిపోతాయి. అది ప్రభుత్వానికి ఇబ్బంది కరం. అందుకే ఎంత మాత్రం ఎన్నికలు నిర్వహించేందుకే ప్రభుత్వం మొగ్గు చూపుతోందని తెలుస్తోంది.

## కృత్రిమ జన్యువు సృష్టి కర్త ఖోరానా

కృత్రిమ జన్యువును నిర్మించిన శాస్త్రవేత్తగా హరగోవింద్ ఖోరానా ఆధునిక జీవశాస్త్రములో ఒక విప్లవానికి తెర లేపాడు. ప్రతి అమినో ఆమ్లపు నిర్మాణ క్రమము మూడు న్యూక్లియోటైడ్ల అమరికతో జన్యువులలో పొందుపరచడి ఉన్నదని కనుగొన్న జీవ శాస్త్ర వేత్త హర గోవింద ఖోరానా. వరుసగా ఉన్న కృత్రిమ జీన్ (డిఎన్ఏ) ముక్కను ప్రయోగశాలలో మొదటిసారిగా సృష్టించడం ద్వారా ఎన్నో పరిశోధనలకు బాట వేశాడు. ఖోరానా నూతన ఆవిష్కరణ జెనెటిక్ ఇంజనీరింగ్ అనే నూతన శాస్త్ర అధ్యయనానికి దారి తీసింది. ప్రయోగశాలలో డీఎన్ఏ (డీ ఆక్సీ రైబో న్యూక్లిక్ ఆమ్లం) సంశ్లేషణ చేయగల్గిన మొట్టమొదటి శాస్త్రజ్ఞుడిగా హరగోవింద్ ఖోరానా పేరుపొందాడు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ పురస్కార గ్రహీతలలో సర్. సి.వి.రామన్ తదనంతరం పేర్కొనదగిన శాస్త్రవేత్త హరగోవింద్ ఖోరానా. పంజాబ్ (ఇప్పుడు పాకిస్తాన్) లో ఓ గ్రామంలోని ఏకైక అక్షరాస్యత కుటుంబంలో జన్మించి, చదవడం, వ్రాయడం తన తండ్రి ద్వారా నేర్చుకుని, నోబెల్ బహుమతి గ్రహీతగా... కృత్రిమ జన్యువును నిర్మించిన మొదటి వ్యక్తిగా ఎదిగాడు హరగోవింద్ ఖోరానా. హరగోవింద్ ఖోరానా (9 జనవరి 1922- 9 నవంబర్ 2011) భారతీయ సంతతికి చెందిన, నోబెల్ బహుమతి పొందిన ప్రఖ్యాత జీవ శాస్త్రజ్ఞుడు. 1922 జనవరి 9న అవిభక్త భారత దేశములోని పంజాబ్ రాష్ట్రమునకు చెందిన రాయపూరు అనే గ్రామములో జన్మించాడు (ప్రస్తుతం పాకిస్తాన్లో ఉన్నది). తండ్రి పన్నులు వసూలు చేసే గ్రామ పట్వారి. అయిదుగురి సంతానములో చివరి వాడు. తొలుత తండ్రి శిక్షణలోను, తదుపరి ముల్తాన్ లో చిన్నతనం నుండే సైన్స్ పట్ల ఆకర్షితుడైన హర్ గోవింద్ చెట్టు కింద గుమిగూడిన ముల్తాన్ లోని దయానంద్ ఆర్య విద్యా ఉన్నత పాఠశాల నుండి తన పాఠశాల విద్యను పూర్తి చేశాడు. పంజాబ్ విశ్వ విద్యాలయము, లాహోర్ (ప్రస్తుతం పాకిస్తాన్) 1943 లో బీ.ఎస్సీ 1945లో ఎం.ఎస్సీ పట్టాలు పొందాడు. లివర్ పూల్ విశ్వ విద్యాలయములో 1945 నుండి 1948 వరకు శాస్త్ర పరిశోధనలు చేసి పీ.హెచ్.డీ పట్టా పొందాడు. సేంద్రీయ కెమిస్ట్రీలో డాక్టరేట్ పొందిన తరువాత, ప్రొఫెసర్ వ్లాదిమిర్ ప్రిలాగ్‌తో కలిసి తదుపరి రెండు సంవత్సరములు పని చేయడానికి జూరిచ్ వెళ్లాడు. వ్లాదిమిర్ ఒక గురువుగా వ్యవహరించాడు. సైన్స్ పట్ల తనకున్న ప్రేమను హరగోవింద్ ఖోరానా మరింత పెంచుకున్నాడు. 1951-52లో విశ్వవిఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయములో మాంసకృత్తులు, న్యూక్లిక్ ఆమ్లములకు సంధించిన పరిశోధన మొదలు పెట్టాడు. 1952లో కెనడా లోని బ్రిటిష్ కొలంబియా (వ్యంకూవర్) విశ్వ విద్యాలములో చేరాడు. అక్కడ అతను తన ఆఔం పరిశోధనను ప్రారంభించాడు. అటు పిమ్మట 1960 లో అమెరికా లోని విస్కాన్సిన్ విశ్వ విద్యాలయములో (మెడిసన్) ఆచార్యునిగా చేరాడు.1966 లో అమెరికన్ పౌరసత్వం పొందాడు. 1970లో ప్రతిష్ఠాత్మకమైన మశాచుసెట్స్ సాంకేతిక సంస్థలో రసాయన శాస్త్ర ఆచార్యునిగా చేరాడు. 2007లో పదవీ విరమణ చేశాడు. అప్పటి నుండి గౌరవ ఆచార్యునిగా పరిశోధనలు సాగించాడు. జీవ శాస్త్రవేత్తలు ఎప్పటినుండో ఎదుర్కొంటున్న ప్రశ్న- ప్రయోగ శాలలో జీవాన్ని కృత్రిమంగా సృష్టించడం సాధ్యమేనా? ఈ దిశలో వంశ పారంపర్యముగా సంక్రమించు జీవ నిర్మాణానికి దోహదం చేసే "కృత్రిమ జీన్"ను సృష్టించ గలిగాడు. ఈ ఆవిష్కరణ జెనెటిక్ ఇంజనీరింగ్ (ఉవనివబితిఇ ఇనిణతినివవతీతినిణ) అనే నూతన శాస్త్ర అధ్యయనానికి దారి తీసింది. జన్యువులలోని కోడ్‌లను సమగ్రంగా వివరించ గలగడం తో, జన్యువులలో తగు విధంగా మార్పులు చేయటం, జీవరాశులలో జన్యు మార్పిడి విధానాల ద్వారా జన్యువులలో అవాంఛిత లక్షణాలు తొలగించటం, అవసరమైనచోట్ల జన్యు మార్పిడి చేయగలగటం వంటి ఎన్నో విధానాలు అమలులోకి వచ్చాయి. ఖోరానా చేసిన ఈ పరిశోధనల ఫలితంగా ఈ రంగం 'బయో టెక్నాలజీ' అనే ప్రత్యేకమైన శాస్త్ర విభాగంగా ఏర్పడింది. ప్రతి అమినో ఆమ్లపు నిర్మాణ క్రమము మూడు న్యూక్లియోటైడ్ల అమరికతో జన్యువులలో పొందు పరచడి ఉన్నదని ఖోరానా కనుక్కొన్నాడు. వరుసగా ఉన్న కృత్రిమ జీన్ (డీఎన్ఏ ) ముక్కను ప్రయోగశాలలో మొదటిసారిగా సృష్టించాడు. డీఎన్ఏ ముక్కలను అతికించు డీఎన్ఏ లిగసే అనబడు ఎంజైమును కనుగొన్నాడు.ఈ పరిశోధనల మూలముగా ఆధునిక జీవశాస్త్రములో ఒక విప్లవము వచ్చింది. 1968లో వైద్య శాస్త్రములో నోబెల్ బహుమతి లభించింది. రాబర్ట్ హోలీ, మార్షల్ నైరెన్‌బర్గ్‌లతో కలిసి అందుకున్నాడు. గైరిందర్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ అవార్డు, లూయిసా స్థూల హోర్విట్జ్ బహుమతి, ప్రాథమిక మెడికల్ రీసెర్చ్ ఆల్బర్ట్ లస్కెర్ అవార్డు, విల్లార్డ్ గిబ్స్ అవార్డు, పద్మవిభూషణ్ అవార్డులను అందుకున్నాడు. 1968లో ఫిజియాలజీ/మెడిసిన్‌లో కణాల జన్యు సంకేతాన్ని కలిగి ఉన్న న్యూక్లియిక్ ఆమ్లాలలో న్యూక్లియోటైడ్ల క్రమం, కణాల ప్రోటీన్ల సంశ్లేషణను ఎలా నియంత్రిస్తుందో చూపించే పరిశోధన కోసం మార్షల్ డబ్ల్యూ. నైరెన్‌బర్గ్ మరియు రాబర్ట్ డబ్ల్యూ హోలీలతో కలిసి ఖోరానా నోబెల్ పురస్కారం పంచుకున్నాడు. నోబెల్ బహుమతి పొందిన తరువాత ఒక సందర్భంలో, డాక్టర్ ఖోరానా ఇలా వ్రాశాడు: 'పేదవాడు అయినప్పటికీ, నా తండ్రి తన పిల్లలకు విద్యను అందించడానికి జీవితాన్ని అంకితమిచ్చాడు. సుమారు 100 మంది నివసించే గ్రామంలో ఏకైక అక్షరాస్యత కుటుంబం మేము.' అర్ధ శతాబ్దానికి పైగా, డాక్టర్ ఖోరానా - వేలాది మంది విద్యార్థులకు శాస్త్రీయ విద్యను అందించడం ద్వారా, మానవ జ్ఞాన రంగాలను అభివృద్ధి చేయడం ద్వారా తన తండ్రి వారసత్వాన్ని కొనసాగించాడు. ఖోరానా నవంబర్ 9, 2011 న కంకార్డ్, మసాచుసెట్స్ లో 89వ ఏట సహజ మరణము చెందాడు.

## కేతిరెడ్డి ఆన్ ఫైర్...

**అనంతపురం, జనవరి 8,** ధర్మవరం రాజకీయం మరింత వేడెక్కనుంది. త్వరలోనే మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే మళ్లీ గుడ్ మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని కేతిరెడ్డి మొదలుపెట్టనున్నారు. దాదాపు రెండేళ్ల విరామం తర్వాత తిరిగి ధర్మవరంలో ఆయన తన పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై గతంలో అధికారలో ఉన్నప్పుడు కబ్జా ఆరోపణలు చేసినప్పటికీ వాటిని అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నిరూపించలేకపోయారని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అంటున్నారు. నిజానికి గత ఎన్నికల్లో తన ఓటమిని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తట్టుకోలేకపోయారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి అవసరాలు, సమస్యలను వెంటనే పరిష్కరించే తనను ఓడించారంటే తాను ఇప్పటికీ నమ్మలేకపోతున్నానంటున్నారు.అందుకే పార్టీ అధికారంలో కోల్పోయిన తర్వాత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఒకానొక దశలో వైసీపీ అధినేత జగన్ పై విమర్శలు చేయడానికి కూడా వెనుకాడలేదు. మద్యం విషయంలో తమ ప్రభుత్వం విఫలమయిందన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు కూడా తమకు అవకాశం లేదని చెప్పారు. సీఎంవోలో ధనుంజయ్ రెడ్డి వ్యవహార శైలిపై కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నాడు ధ్వజమెత్తారు. తాను ఉన్నది ఉన్నట్లు మాట్లాడతానని, తాను వైసీపీలోనే కొనసాగుతానని తర్వాత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వివరణ ఇచ్చారు. జగన్ కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను మర్చిపోవడం, వాలంటీర్లనే సర్వస్వంగా భావించడం ఈ దుస్థితికికారణమని కూడా కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు.అలాంటి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తిరిగి యాక్టివ్ అవుతున్నారు. కేతిరెడ్డి ఒకసారి కాంగ్రెస్ నుంచి మరొక సారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచారు. రెండు సార్లు ఓటమి పాలయ్యారు. అయితే 2024 ఎన్నికల్లో ఓటమికి తాను కారణం కాదన్న ధోరణి ఆయనలో స్పష్టంగా ఇప్పటికీ కనిపిస్తుంది. తన నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధితో పాటు ప్రజలతో తాను మమేకమైన తీరు ఓటమి అసాధ్యమన్న భావనలోనే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఉన్నారు. అందుకే మరొకసారి గుడ్ మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికలకు మూడేళ్ల ముందే ధర్మవరంలో తిరిగి గెలుపొంది తనపై వచ్చిన విమర్శలకు చెక్ పెట్టాలన్న యోచనలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఉన్నట్లు కనపడుతుంది.

# సాహిత్యమే ఆలంబనగా

మృదుల ఓ సాధారణ కుటుంబంలో పుట్టారు. తండ్రి ప్రోత్సాహంతో సాహిత్య అధ్యయనం ప్రారంభించారు. తల్లి పెంపకంలో సామాజిక విలువలు అలవర్చుకున్నారు. స్వశక్తితో అధ్యాపకురాలిగా ఎదిగారు. యువత, మహిళలను పట్టి పీడుస్తున్న సామాజిక రుగ్మతలపై తన కలాన్ని ఎక్కుపెట్టారు. ఇటీవలె 'రుధిరం నుండి క్షరం దాకా' అంటూ సమాజంలో నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలతో మన ముందుకు వచ్చిన ఆమె పరిచయం నేటి మానవిలోసూర్యాపేట జిల్లా నేరేడుచెర్ల గ్రామంలో పుట్టిన పోరెడ్డి (సిరికొండ) మృదుల వ్యవసాయం చేసుకొనే తల్లిదండ్రుల పెంపకంలో పెరిగారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో, అనుభవజ్ఞులైన గురువుల మార్గదర్శకత్వంలో సాంప్రదాయం, ఆధునికత రెండూ కలగలిసిన భావజాలంతో ఆమె బాల్యం గడిచింది.

అధ్యాపకురాలిగాడిగ్రీలో సైన్స్ స్టూడెంట్ అయిన మృదుల బీఈడీ, ఎంఈడి, ఎంఏ సోషియాలజీ, ఎంఏ తెలుగు పూర్తి చేశారు. మధ్యలో ఎంఈడి పూర్తయిన తర్వాత పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2018లో టీఎస్పీఎస్సీ ద్వారా తన ప్రతిభతో అరడజను ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ప్రస్తుతం ఇబ్రహీంపట్నంలోని సాంఘిక సంక్షమ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా పని చేస్తున్నారు.సాహిత్యంతో పరిచయంమృదుల తన తండ్రి ప్రభావంతో సాహిత్యంపై ఆసక్తిని పెంచుకున్నారు. చిన్నతనంలో మంచి మంచి సినిమాలు చూసేవారు. అలాగే తండ్రి ప్రోత్సాహంతో బాలభారతం, భక్తతుకారాం, తేనె మనసులు, మూగమనసులు వంటి సినిమాలు చూసి వాటిలోని పాటలు బాగా పాడేవారు. అప్పటి కవులు, రచయితలు రాసినటువంటి పాటలు, మాటలు, ఊరి గ్రంథలయంలో చదివిన సాహిత్యం తెలియకుండానే ఆమెను సాహిత్యం వైపు అడుగులు



వేయించింది. ఇక ఎంఏ తెలుగు చేయడంతో పూర్తిగా సాహితీ లోకంలోకి వచ్చేశారు. పోటీ పరీక్షల కోసం చలం, కొడవటి గంటి కుటుంబరావు , శ్రీశ్రీ, దాశరధి, వట్టికోట మొదలగు వారి పుస్తకాలను బాగా చదివేవారు. అధ్యాపకురాలిగా విద్యార్థులకు బోధించే క్రమంలో స్త్రీవాద పుస్తకాలైన నీలిమేఘాలు, విముక్త, స్త్రీ, స్వీట్ హొమ్. వంటి పుస్తకాలతో నిత్య సహచర్యం ఆమె సాహిత్యానికి మరింత పదును పెట్టింది.మహిళా సమస్యలపైమృదుల ఇప్పటి వరకు 'మధుకవనం' కవితా సంపుటి , రుధిరం నుండి క్షరం దాకా, అవిభాజ్యం అనే స్త్రీవాద కవితా సంపుటాలు ముద్రించారు. ఇంకా వివిధ రకాల పరిశోధనా వ్యాసాలు, కథలు రాస్తూ వివిధ సాహితీ సమూహాలలో నిరంతరం చైతన్యంగా ఉంటున్నారు. సమాజంపై సాహిత్యం ఎప్పుడూ కూడా ఆరోగ్యకరమైన ప్రభావమే చూపుతుందని మృదుల బలంగా నమ్ముతారు. పుస్తకంలో ఉండే విజ్ఞానం ఎన్నో తరాలకు చేరవేసే సంపద అంటారు. బట్టలు శరీరాన్ని మాత్రమే కప్పుతాయి. చిరిగిపోయిన తర్వాత ఉపయోగపడవు. కానీ పుస్తకం కప్పి ఉన్న మన మెదడుని తరిగిపోని జ్ఞానంతో విచ్చుకునేలా చేస్తుందంటారు.

కవిత్వమే నేస్తంగాఅధ్యాపకురాలిగా పని చేస్తూనే నిత్య విద్యార్థినిగా నిరంతరం అధ్యయనం చేస్తూ రచనలకు పూర్తి న్యాయం చేస్తున్నారు మృదుల. గురుకుల ఉద్యోగిగా కొన్నిసార్లు 36 గంటలు పని ఒత్తిడితో ఉన్నా కూడా ఎన్నోసార్లు రాత్రిళ్లలో కవితలు రాస్తూ పని ఒత్తిడి నుంచి బయటపడతారు. భర్త సహకారంతో ఉద్యోగాన్ని, కుటుంబాన్ని, సాహిత్యాన్ని సమన్వయం చేసుకుంటున్నారు.చైతన్యం నింపుతూలోతైన పరిశోధనా వ్యాసాలను రాయాలని, ప్రస్తుతం సమాజంలో ఉన్నటువంటి సామాజిక రుగ్మతలుగా తయారైన డ్రగ్స్, మోసం, దోపిడీ , కుల వివక్ష, వరకట్నం, లైంగిక దాడులను నిరసించే రచనలు చేస్తూ సమాజాన్ని చైతన్యం చేస్తున్నారు. అలాగే అధ్యాపక వృత్తిలో మంచి సంతృప్తిని పొందుతూ భవిష్యత్ తరానికి అవసరమయ్యే యువతను తయారు చేస్తున్నారు. సామాన్యులకు సైతం అర్థమయ్యే పదజాలంతో కథలు, వ్యాసాలు, వచన కవిత్వం వంటివి రాసేలా తన భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకున్నారు.అమ్మ నుండే నేర్చుకున్నా..మా కుటుంబంలో రచనలు చేసే వారు ఎవరూ లేరు. పుస్తకాలు చదివే క్రమంలోనే భావోద్వేగాలకులోనై మా అమ్మను, ఆవిడలో ఉన్న కష్టపడే తత్వాన్ని గుర్తు చేసుకున్నప్పుడు న్యాంతో హార్డ్ వర్క్ చేయాలనిపించింది. సమయాన్ని ఏమాత్రం వృధా చేయకూడదని అప్పుడే నిర్ణయించుకున్నాను. సమాజం కోసం ఏదైనా ఉపయోగపడే పని చేయాలి అనేది అమ్మ నుండే నేర్చుకున్నాను.

# జీవితం అంటే సినిమా కాదు. యువత ఆలోచన చేయండి

నిజజీవితం అంటే రెండున్నరగంటల సినిమా కాదు... అన్నీ మారిపోయి శుభం కార్డు పడడానికి

సమాజంలో జరిగే కొన్ని విషయాలలో ప్రజలను చైతన్య పరిచేందుకు నిజ జీవితంలో జరిగిన కథ, కథనలతో సినిమాలుగా మలిసి

సమాజంలో చిత్ర ప్రదర్శనకు ఏర్పాటు చేస్తారు.దాని వల్ల కొంతమందైన చైతన్యంచెంది జీవితంలో బాగుపడుతారు, రియాలైజ్ అవుతారని జీవితంలో జరిగిన తప్పులు మళ్ళీ జరుగకుండా జాగ్రత్త పడుతారని ఆశాభావంతో సినిమా నిర్మాణం చేసి ప్రజల ముందుకు పంపుతారు.అంతేగాని సినిమా లాగా జీవితాలు ఉండవని నేటి యువత గమనించగలరని ఇక్కడ మనం ఒక కుటుంబ ప్రస్తావన పరిశీలన చేద్దాం చూడండి.జరిగిన విషయం చాలా స్పష్టంగా సమాజంలో నడుస్తున్న విధానంలో చట్టం చెప్పిన్నట్టు హక్కులు పొందుటకోసం కని పెంచి సకల సౌకర్యాలు కల్పించి సమాజంలోగుర్తింపు స్థాయి కలిగిన వెంటనే పశు ,పక్షులుగా... ప్రవర్తించి కన్న వారిని కాదని, బాల్య దశలో పెంచిన, పెరిగిన విధానం మర్చిపోయిన విధానం మనం ఇక్కడ పరిశీలన చేయవచ్చు. చూడండి అందరం ఆలకిద్దాంఒకసారి 45 ఏళ్ల వయసున్న ఒకామె కోర్టు మెట్లు ఎక్కింది.జడ్జిగారి ముందు ఆమె ఇలా విన్నవించుకుందొ "మా వారికి ఆరోగ్యం బాగాలేదు. మాకు ఒక పాప ఉంది. నేను అందరి ఇళ్లలో పనిచేసి తెచ్చిన డబ్బుతో కుటుంబాన్ని పోషిస్తున్నాను. అందరినీ అడుక్కుని ఎలాగోలా నా కూతురికి మంచి చదువు చెప్పించాను.మా అమ్మాయిని ఎటువంటి కష్టం తెలియకుండా పెంచాను. అమ్మాయి కూడా బాగా చదివి ఉద్యోగం సంపాదించుకుంది. ఇక మా కష్టాలు తీరాయి అనుకునే లోపు అమ్మాయి కనిపించకుండా పోయింది. ఎవరైనా మాయమాటలు చెప్పి మోసంచేసి ఎత్తుకుపోయారేమోc.... అని చెప్పింది.జడ్జిగారు ఆ విషయం



గురించి పూర్తిగా విచారించగా, ఆ రోజు వాళ్ళ అమ్మాయి కోర్టుకు వచ్చింది.బోనులో ఎదురెదురుగా తల్లి కూతుర్లు. ఆ అమ్మాయి కళ్ళలో ఏమాత్రం ప్రేమ కనిపించలేదు. తప్పు చేశానన్న పశ్చాత్తాపమూ లేదు.ఆ అమ్మాయి... "నన్ను ఎవరూ మోసం చేయలేదు. నన్ను ఎవరూ ఎత్తుకుని పోలేదు. నేను మేజర్ ని. నాకు నచ్చిన వ్యక్తిని పెళ్లి చేసుకున్నాను." అని చెప్పింది.ఇంట్లో వాళ్లకు ఒక్కమాటైనా చెప్పాలి కదా!.... అని అడగాలని అనుకున్నా, కోర్టులో ఇలాంటి సంభాషణలు ఉండరాదు. కనుక ఒక గంటసేపు తల్లి కూతుర్లు మాట్లాడుకోవలసిందిగా జడ్జిగారు తీర్పు ఇచ్చారు.జడ్జిగారి ఆశ ఏంటంటే... ఒకవేళ ఆ తల్లీకూతుళ్ళు కలిసి మాట్లాడుకుంటే, ఆ తల్లి కష్టాన్ని కూతురు అర్థం చేసుకుంటుందని, గతాన్ని తలచి ఆమె మారుతుందేమో అని.ఆయనకూ మనసు ఉంది కదా! అందుకే ఆలోచించి అలా చెప్పారు.ఒక గంట తరువాత మళ్ళీ వచ్చిన తల్లి కూతుర్లు ఎదురుగా నిలబడ్డారు. కానీ, ఎటువంటి మేజిక్కూ జరగలేదు.అమ్మ ఒక నిశ్చయానికి వచ్చి, "ఇక అమ్మాయి ఇష్టం అండీ... తను సంతోషంగా ఉంటే మాకు అంతే చాలు. ఒక్కమాట... వాళ్ళ నాన్నతో వెళ్ళొస్తానని చెప్పమనండి. ఆయనకు ఆ పిల్లంటే ప్రాణం" అని తల్లి చెప్పింది."వాళ్ళ నాన్న ఎక్కడ?" అని అడగగా... అతను ఒక మూలన కూర్చుని ఇవన్నీ గమనించి కన్నీరు పెట్టుకుంటున్నాడు. అతను వికలాంగుడు అతనిని ఒకరు ఆసరాగా పట్టుకుని ఉన్నారు.అయినా ఏమాత్రం మనసు కరగని ఆ అమ్మాయి "ఇక నేను వెళ్లొచ్చా"... అని అడిగి బయట తన భర్త వేచిచూస్తున్న కార్ ఎక్కి వెళ్లిపోయింది.ఆ అమ్మాయిని శిక్షంచడానికి కోర్టుకి అధికారం లేదు. ఃఆర్డర్ వేసి ఇవి ఆచరించి తీరాలిః అని చెప్పడానికి ఇంకా చట్టాలు రాలేదు.జడ్జిగారు ఆ అమ్మను ఉద్దేశించి... "ఇప్పుడెలా వెళతారు?" అని అడిగితే... "బస్టాండ్ లో నలుగురి దగ్గర అడుక్కుని మా ఊరువెళ్ళిపోతాం. అక్కడ మళ్ళీ ఇళ్లలో పనిచేసుకుని మా బతుకులు ఈడ్చేస్తాం." అని అంటుంటే అక్కడ అందరి కళ్ళలో కన్నీళ్లు.కోర్టు నుండి బయటకు వచ్చిన జడ్జిగారు ఆమెకు వెయ్యి రూపాయలు ఇవ్వగా, అక్కడ ఉన్నవారంతా తోచిన సాయం చేసి పంపారు.సినిమాల్లో లాగా నిజ జీవితాల్లో మార్పులు ఉండవు.తప్పు చేశామేమో అనే పశ్చాతాపం ఉండదు. చట్టం కూడా కొన్నిసార్లు మౌనంగా చూస్తూ ఉండాలి అంతే మన పిల్లలకు మన కష్టం తెలియకుండా పెంచాలి అని అనుకోవడమే పొరపాటు.ప్రేమను పంచినట్టే కష్టాన్ని కూడా పంచండి. అప్పుడైనా కాస్తంత మానవత్వంతో మనుషులుగా మిగిలిఉంటారు. లేకపోతే మానవత్వాన్ని మరిచిపోయి, ప్రేమగా పెంచిన తల్లిదండ్రుల్ని నిర్దాక్షిణ్యంగా గాలికొదిలేసి తమదారిన తాము

# ఇవి తెలుసుకుంటే



జీవితంలో స్థస్ అనేది ఎవ్వరికీ అంత ఈజీగా రాదు. అనుకున్నది సాధించాలంటే ఎంతో కష్టపడాలి. అలాంటి విజయాన్ని సాధించడానికి ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయా లేంటి? మనల్ని మనం ఎలా తీర్చిదిద్దుకుంటే విజయం వరిస్తుందో అన్న విషయంపై నిపుణులు ఏం చెబుతున్నారో చూద్దారౌసంతోషంసంతోషం, ఆనందం అనేవి కేవలం ఫీలింగ్స్ మాత్రమే కావు.. అదొక లైఫ్ స్టైల్ లాంటిది. మనం చేసే పనిలో మనకు సంతృప్తి లేనట్టయితే, అందులో విజయాన్ని పొందడం కష్టం. అందుకే చేసే పనిని ఇష్టంగా చేయడం అలవాటు చేసుకోవాలి. అందులోనే సగం విజయం సొంతమైనట్టే.నమ్మకంమనం చేసే పనిపై పూర్తి నమ్మకం ఉండాలి. ఏదైనా సాధించగలం అని బలమైన నమ్మకం ఉంటే అసాధ్యం కూడా సుసాధ్యమవుతుంది.లక్ష్యంలక్ష్యం లేని జీవితం వ్యర్థం. జీవితంలో పైకి ఎదగాలంటే ముందుగా ఓ లక్ష్యన్ని నిర్ధేశించుకోవాలి. ఆ లక్ష్య సాధనకి కృషి చేయాలి.పట్టుదలచేసే పని ఏదైనా పట్టుదల ప్రదర్శించాలి. మనం చేయడానికి ఇప్పుడు ఇదొక్క పనే వుందన్నట్టుగా పట్టుదలతో పనిచేయాలి. మనకున్న పట్టుదలే విజయాన్ని సాధించిపెడుతుంది.స్ఫూర్తినచ్చిన విషయాల నుంచి, వ్యక్తుల నుంచి స్ఫూర్తి పొందాలి. ఆ ప్రేరణే మనల్ని ముందుకు నడిపిస్తుంది. విజయం వరకు వెంట తీసుళ్తుంది.విశ్వాసంమీరు తలుచుకుంటే చేయలేనిది అంటూ ఏదీ లేదు. ధృడమైన విశ్వాసం ఒక్కటే మనల్ని విజయవంతమైన మనిషిగా తీర్చిదిద్దుతుంది. మనలో వున్న శక్తిని మనమే నమ్మకపోతే ఇంవరు నమ్ముతారు. అది గ్రహించినప్పుడే విజయం దరి చేరుతుంది.విలువలువిలువలు పాటించే విషయంలో ఎప్పుడూ రాజీపడొద్దు. ఎందుకంటే విలువలు లేకుండా అడ్డదారిలోనూ విజయం సాధించొచ్చేమో కానీ ఆ విజయాలకి విలువ వుండదని గ్రహించాలి. విలువలు లేని విజయం మీకు సరైన వ్యక్తిత్వం లేకుండా చేస్తుందనే సత్యాన్ని తెలుసుకోవాలి.జీవితం పట్ల అవగాహనజీవితం ఎలా వుండాలి అనే విషయంలో ఒక సరైన అవగాహన వుండాలి. జీవితం అలా వుండటం కోసం కృషిచేయాలి. అప్పుడే మీ కలలు నిజం అవుతాయి.సవాళ్లు ఎదుర్కొనేందుకు సిద్ధంగాజీవితంలో ఎప్పుడైనా, ఏ సవాళ్లయినా ఎదురు కావచ్చు. ఆ సవాళ్లను ఎదుర్కోవడానికి వెనుకాడకుండా సిద్ధంగా వుండాలి.

## ఆకులపై అద్భుత చిత్రాలు

నైపుణ్యం అనేది ఒకరి సొత్తు కాదు. నేర్చుకోవాలనే తపన ఉండాలే కానీ దాన్ని ఎవరైనా సొంతం చేసుకోవచ్చు. అలాగే పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపిస్తోంది కల్లెం ధనుజ. తన ఆలోచనలను ప్రకృతిలో దొరికే ఆకులపై ప్రతిబింబిస్తుంది. అద్భుతమైన నైపుణ్యంతో అందమైన చిత్రాలతో అందరి ప్రశంసలు అందుకుంటోంది. లీఫ్ ఆర్ట్‌తో పాటు పెయింటింగ్, ఎస్సే రైటింగ్, గానం వంటి పలు రంగాల్లో రాణిస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. ఇలా ప్రకృతినే కాన్వాస్‌గా మార్చిన యాదాద్రి యువతి పరిచయం నేటి మానవియాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన కల్లెం సాయిలు, పార్వతమ్మ దంపతుల బిడ్డ కల్లెం ధనుజ. నిరుపేద కుటుంబంలో పుట్టినా, ప్రతిభకు పేదరికం అడ్డుకాదని తనలోని నైపుణ్యంతో నిరూపించింది. చిన్ననాటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న ఆమె చదువుతో పాటు కళలపై ప్రత్యేక ఆసక్తి పెంచుకుంది.కరోనా కాలమే కళకు కొత్త దారిప్రస్తుతం నల్లగొండ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా పనిచేస్తున్న ధనుజ, ఉపాధ్యాయ వృత్తితో పాటు తనలోని కళాకారిణిని మరింత మెరుగు పరుచుకుంటోంది. 'ఏదైనా కొత్తగా కనిపిస్తే దాన్ని కళారూపంలో తీర్చిదిద్దాలనే తపన చిన్నప్పటి నుంచే ఉంది' అని ఆమె చెబుతుంది. కరోనా లాక్‌డౌన్ సమయంలో ఆన్‌లైన్‌లో లీఫ్ ఆర్ట్ కళాకారుడు గుండు శివకుమార్ నైపుణ్యాలను చూసి ఆశ్చర్యపోయిన ధనుజ తను కూడా ఆ కళను నేర్చుకోవాలనుకుంది. అనుకున్న వెంటనే దాన్ని ఆచరణలో పెట్టింది. పట్టుదలతో లీఫ్ ఆర్ట్ నేర్చుకుంది.చెట్టు ఆకులతొలుత కాలుగచెట్ల ఆకులపై చిన్న చిన్న డిజైన్లు, పేర్లు రాయడం ప్రారంభించింది. ఆ తర్వాత రావిచెట్టు ఆకులపై స్వాతంత్ర్య సమరయోధులు, దేవుళ్లు, రాజకీయ నాయకులు, ప్రముఖుల ముఖచిత్రాలను అద్భుతంగా చెక్కడం నేర్చుకుంది. అలాగే బర్త్‌డేలు, మ్యారేజ్‌డేలు, ప్రత్యేక సందర్భాలకు అనుగుణంగా ఆకులపై చిత్రాలు వేసి సంబంధిత వ్యక్తులకు బహుమతిగా పంపిస్తోంది. ఇప్పటివరకు వందకు పైగా లీఫ్ ఆర్ట్ చిత్రాలు రూపొందించి ప్రత్యేక గుర్తింపు సంపాదించింది.కుటుంబమే నా బలంతన విజయానికి కుటుంబ ప్రోత్సాహమే ప్రధాన కారణమని ధనుజ గర్వంగా చెబుతుంది. ముఖ్యంగా తన అక్క ధర్మమణి తన బ్యాక్‌బోన్ అంటుంది. 'విథౌట్ హర్ ఐ ఆం నథింగ్. చిన్నప్పటి నుంచి ప్రతి రంగంలో ముందుండాలని మా అక్క నన్ను నిత్యం ప్రోత్సహించింది. అవసరమైన సామగ్రి అందిస్తూ, నా ఆలోచనలకు బలం ఇచ్చింది' అంటూ ఆమె తన సంతోషాన్ని వ్యక్తం చేసింది.విద్యలోనూ శిఖరంకళల్లోనే కాదు విద్యారంగంలోనూ ధనుజ అసాధారణ ప్రతిభ కనబరిచింది. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి పీజీ (తెలుగు) పూర్తి చేసి, యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి స్వర్ణ పతకం అందుకుంది. వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరిగిన 23వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ గోల్డ్ మెడల్‌ను స్వీకరించింది. 2021లో ఈ ఘనత సాధించగా, ఆమె విజయం జిల్లాకే గర్వకారణంగా నిలిచింది.మహిళలకు సందేశం'పట్టుదల ఉంటే ఆడపిల్లలు ఏ రంగంలోనైనా ఉన్నతస్థాయికి చేరుకోవచ్చు. అవకాశం కోసం ఎదురు చూడకుండా, మనలోని ప్రతిభను మనమే వెలికితీయాలి' అని ధనుజ యువతకి పిలుపునిస్తోంది. లీఫ్ ఆర్ట్‌తో పాటు మరిన్ని కళారంగాల్లో తన ప్రయాణాన్ని మరింత విస్తరించాలని, ప్రభుత్వ ప్రోత్సాహం లభిస్తే ఈ కళను అంతర్జాతీయ స్థాయికి తీసుళ్లాలని ఆమె ఆకాంక్ష. గ్రామస్తులు కూడా ధనుజలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రభుత్వాలు చేయూతనివ్వాలని కోరుతున్నారు. ప్రకృతిని ప్రేమిస్తూ, కళను సాధనగా చేసుకుని, విద్యను ఆయుధంగా మలుచుకున్న కల్లెం ధనుజ నేటి యువతికి నిజమైన ఆదర్శం.

## వాస్తవాలను తెలుసుకోండి నిజమా కదా ఆలోచన చేయండి.

మనిషి ఇరుక్కున్నాడు మెగా గ్లోబలైజేషన్ లోద్రమ్ముల మోతను సంగీతమంటున్నారు. !పీలికబట్టల్ని వస్త్ర ధారణ అంటున్నారు.!భౌతిక అకర్షణను ప్రేమని పిలుస్తున్నారు.! సహజీవనాన్ని సంసారమంటున్నారు.!గ్రాఫిక్ గిమ్మిక్కులను సినిమా అంటున్నారు.!డూప్ ల పోరాటాన్ని హీరోయిజం అంటున్నారు.!పదవుల పోరాటాన్ని ప్రజాస్వామ్యమంటున్నారు.అధికార ఆరాటాన్ని రాజకీయమంటున్నారు.!ఆస్తుల పంపకాన్ని కుటుంబం అంటున్నారు.!దారితప్పిన సరదాలను సంస్కృతి అంటున్నారు.! భుక్తి మార్గాన్ని చదువు అంటున్నారు.!కోరిన కోర్కెలు తీరిస్తేనే... దేవుడంటున్నారు.!ఆస్తి ఉంటేనే... గొప్పవాడు అంటున్నారు.!మందు పోయిస్తేనే...మిత్రుడు అంటున్నారు.! కట్నం తెస్తే...భార్య అంటున్నారు.!సొమ్ములు తెస్తేనే... సంసారం అంటున్నారు.! కాసులు తెస్తేనే... కాపురం అంటున్నారు.!నిజాయితీగా ఉంటే... అసమర్థుడంటున్నారు.!సక్రమంగా ఉంటే... అమాయకుడంటున్నారు.!అసత్యాలు మాట్లాడితే... బ్రతక నేర్చిన వాడంటున్నారు.!నిజం పలికితే... నీ ౖందుకు పోవోయ్ అంటున్నారు..!న్యాయబద్ధంగా ఉంటే... ఎలా బ్రతుకుతాడో అంటున్నారు.!అన్యాయంగా బ్రతికినా... స్థస్...ఎంచక్కా ఉన్నాడంటున్నారు.!అన్యాయాన్ని ఎదిరిస్తే... అతనిందుకు అంటున్నారు.!నిజాయితీగా బ్రతికితే... కూడుపెడుతుందా అంటున్నారు.!మాయకమ్మిన జీవితాన్ని శాశ్వతమనుకుంటున్నారు.!మరణమనే మహా సత్యాన్ని విస్మరిస్తున్నారు.!పరిస్థితులకు అనుగుణంగా పాత అర్థం చెరిగిపోయి, ప్రయోజనాలకు అండగా... సరికొత్త పరమార్థం ఆవిర్భవిస్తోంది.!స్వార్థ కాంక్షణుగుణంగా... విపరీతార్థం ఆవిష్కృతమవుతోంది.!ఇదే గ్లోబలైజేషన్ మహిమ అంటేటెక్నాలజీ పెరిగింది...సౌకర్యం పెరిగింది...విలాసం పెరిగింది...విజ్ఞానం పెరిగింది...కాలుష్యం పెరుగింది...ఖర్చు పెరిగింది...కల్తీ పెరిగింది...రసాయన బంధం పెరిగింది...అన్నీ పెరిగాయి...కానీ! పెరుగుట విరుగుట కొరకే అన్నట్లుమన ఆయుష్ ప్రమాణం మాత్రం 50% పైగా తగ్గింది..రోగం తెలియని చికిత్సలౌశవాలకు రక్తపరీక్షలు...విద్య పెద్ద వ్యాపారం...వ్యాధి ఇంకా పెద్ద వ్యాపారం దహించనున్న గ్లోబల్ వార్నింగ్.... భావితరాలకు వార్నింగొఅయినా బాధ్యత లేనట్లు..

# సింపుల్‌గా క్లాస్ తీస్కున్న అనసూయ

సీనియర్ యాంకర్ గా, నటిగా అనసూయ భరద్వాజ్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బుల్లితెర వెండి తెర రెండు చోట్లా రాణిస్తున్న నటి. ముఖ్యంగా హీరోయిన్ ఓరియెంటెడ్ (లేడీ ఓరియెంటెడ్) సినిమాలతోను అనసూయ మెప్పించారు. ఇటీవల వరుసగా పలువురు అగ్ర హీరోల సినిమాల్లో క్యారెక్టర్ నటిగా కనిపిస్తూ, అందరి మన్ననలు పొందారుఅనసూయ గతంలో –కథనం– అనే చిత్రంలో నాయికగా నటించింది. తదుపరి మరికొన్ని పవర్‌ఫుల్ పాత్రలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఫ్లాష్ బ్యాక్ అనే చిత్రంలో అనసూయ ఒక పవర్‌ఫుల్ అండ్ బోల్డ్ పాత్రలో నటిస్తున్నారు. ప్రభుదేవా – రెజినా కసాండ్రాతో కలిసి ఆమె నటించిన ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఓటీటీల కోసం రూపొందుతున్న ఓ రెండు వెబ్ సిరీస్ లలోను అనసూయ నటిస్తోంది. ఇవి నాయికా ప్రధాన క్రైమ్ థ్రిల్లర్లు.ఇటీవల –పుష్ప 2: ది రూల్ – చిత్రంలో అత్యంత ప్రభావం చూపే పాత్ర –దాక్షాయణి–గా నటించింది. దాక్షాయని మోస్ట్ పవర్‌ఫుల్ పాత్రతో మెప్పించారు. అనసూయ సోషల్ మీడియాలో వచ్చే విమర్శలను సైతం లెక్కచేయక తన దారిలో తాను దూసుకుపోతూ ముక్కుసూటి మనిషిగా గుర్తింపు పొందారు. ఇటీవల నటుడు శివాజీతో ఎపిసోడ్స్ లో అనసూయ తీవ్రమైన ఉద్వేగంతో స్పందించారు. తాను కూడా హీరోయిన్ గా నటించాను! అని అనసూయ చేసిన వ్యాఖ్యలకు సోషల్ మీడియాల్లో కౌంటర్లు పడుతున్నాయి. దీనికి అనసూయ క్లాస్ తీస్కుంటూ నిజమైన హీరోయిన్ ఎలా ఉండాలో కూడా చెప్పారు. సత్యం మాట్లాడే ధైర్యం.. సొంత దారిలో నడవడం.. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండటం నిజమైన హీరోయిన్ లక్షణాలు అని విశ్లేషించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.నటుడు శివాజీతో ఎపిసోడ్ లో అనసూయపై చాలా ట్రోలంగ్ జరిగింది. కొన్నిసార్లు ఈ ట్రోలింగ్ ఏ రేంజుకు చేరిపోయింది! అంటే అనసూయ ఆల్మోస్ట్ ఎమోషనల్ అయిపోయి కన్నీటిని ఆపుకోవాల్సిన దుస్థితి కూడా వచ్చింది. ఒక బలమైన వ్యక్తిత్వం ఉన్న మహిళగా అనసూయ ట్రోలర్స్ పనిని ఖండించారు.



# అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ప్రగ్యా జైస్వాల్!



ప్రముఖ హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ తాజాగా కొత్త ఏడాది సందర్భంగా కొత్త ఆరంభం అంటూ గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తూ..అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది ఈ ముద్దుగుమ్మ. కొత్త ఏడాదిలో భాగంగా గ్లామర్ వలకబోస్తూ మినీ స్కర్ట్ ధరించిన ఈమె.. తన అందాలతో మరొకసారి అభిమానులను మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా భిన్నమైన ఫోజులు ఇస్తూ అభిమానులను రిఫ్రెష్ చేసింది. మొత్తానికైతే చాలా రోజుల తర్వాత మరింత గ్లామర్ గా కనిపిస్తూ కొత్త ఏడాది మరింత కొత్తగా అభిమానులను ఆకట్టుకోవడానికి సిద్ధమయ్యింది ప్రగ్యా జైస్వాల్.2014లో విరాట్టు అనే చిత్రం ద్వారా కోలీవుడ్ సినీరంగ ప్రవేశం చేసిన ఈమె.. ఆ తర్వాత 2015లో పీరియాడికల్ డ్రామా మూవీ కంచె ద్వారా తొలిసారి తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయం అందుకోవడమే కాకుండా ఉత్తమ తొలి మహిళ అరంగేట్రం విభాగంలో సౌత్ ఫిలింఫేర్ అవార్డు లభించింది. అంతేకాదు ఇటీవల గద్దర్ అవార్డు కూడా లభించింది. తమిళ్, తెలుగు మాత్రమే కాకుండా టిటూ ఎంబీఏ అనే చిత్రంతో హిందీ రంగ ప్రవేశం కూడా చేసింది. అలాగే నక్షత్రం, ఆచారి అమెరికా యాత్ర , అఖండ వంటి చిత్రాలలో నటించి మంచి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది.1991 జనవరి 12న మధ్యప్రదేశ్లో జన్మించిన ఈమె చిన్నతనం నుంచే కళ మరియు సంస్కృతి రంగంలో ప్రావీణ్యం పొంది, అనేక సాంస్కృతిక పురస్కారాలను కూడా దక్కించుకుంది. ఇకపోతే అఖండ సినిమా తర్వాత డాకు మహారాజ్ సినిమాలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె అఖండ 2 లో కేవలం ఆమె ఫోటోను మాత్రమే ఉపయోగించారు.. ప్రస్తుతం టైసన్ నాయుడు అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ దశలో కొనసాగుతోంది. ఇక భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమాతో ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి. మరోవైపు సన్నీ డియోల్ తో కలిసి ఒక క్రైమ్ థ్రిల్లర్ మూవీలో నటిస్తోంది. ఎం.పద్మకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సూర్య అనే టైటిల్ ను ఖరారు చేశారు. ప్రస్తుతం జైపూర్లో షూటింగ్ జరుపుకుంటుంది . ఈ ఏడాది విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈమధ్య కాలంలో నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె గ్లామర్ తోనే ఫాలోవర్స్ ను పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. అటు సోషల్ మీడియాలో ఫాలోవర్స్ పెరిగితే సినిమాలలో మరింతగా అవకాశాలు పెరుగుతాయనే ఆలోచన కూడా చేస్తున్నట్లు నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రగ్యా జైస్వాల్ అందానికి, అభినయానికి వరుస అవకాశాలు రావాలి అని, ఈ ఏడాది ఫుల్ బిజీ కావాలని అభిమానులు కోరుకుంటున్నారు. మరి ప్రగ్యా జైస్వాల్ కి ఈ కొత్త ఏడాది ఏ విధంగా ఉపయోగపడుతుందో చూడాలి.

# టాప్ 2 ప్లేస్ లో నాగార్జున.. ఈసారీ రెస్పాండ్ అవుతారా?

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో స్టార్ యాక్టర్స్ నెట్ వర్త్ పై రీసెంట్ గా వచ్చిన రిపోర్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. 2025 వరకు హీరోల ఆస్తుల అంచనాలను ఓ జాతీయ మీడియా సంస్థ విడుదల చేయగా.. అందులో టాలీవుడ్ కు చెందిన పలువురు సీనియర్ నటులు టాప్ 10 జాబితాలో చోటు దక్కించుకోవడం విశేషంగా మారింది.



ముఖ్యంగా అక్కినేని నాగార్జున పేరు రెండో స్థానంలో కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అయితే ఆ రిపోర్ట్ ప్రకారం, బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్ దేశంలోనే అత్యధిక సంపద కలిగిన నటుడిగా మొదటి స్థానంలో నిలిచారు. ఆయన నికర ఆస్తుల విలువ సుమారు రూ.12,931 కోట్లుగా అంచనా.షారుక్ తర్వాతి స్థానంలో టాలీవుడ్ కింగ్ నాగార్జున ఉన్నారు. నాగార్జున మొత్తం సంపద దాదాపు రూ.5000 కోట్లుగా ఆ రిపోర్ట్ పేర్కొంది. అనేక మంది బాలీవుడ్ హీరోలు ఉండగా, నాగార్జున రెండో స్థానంలో ఉండటం గమనార్హం. మూడో స్థానంలో బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ ఉన్నారు. ఆయన సంపద సుమారు రూ.3225 కోట్లుగా అంచనా.ఆ తర్వాత హృతిక్ రోషన్ (రూ.3100 కోట్లు), అక్షయ్ కుమార్ (రూ.2250 కోట్లు), ఆమిర్ ఖాన్ (రూ.1860 కోట్లు) వరుసగా ఉన్నారు. ఏడో స్థానంలో మన మెగాస్టార్ చిరంజీవి నిలిచారు. ఆయన నికర ఆస్తులు సుమారు రూ.1750 కోట్లుగా నివేదిక వెల్లడించింది. ఆ తర్వాత స్థానాల్లో బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్, టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఉన్నారు.అయితే టాప్ 10లో ఇద్దరు సీనియర్ తెలుగు నటులు, ఒక యంగ్ హీరో ఉండటం టాలీవుడ్ స్థాయిని మరోసారి చాటి చెప్పిందని అభిమానులు అంటున్నారు. అదే సమయంలో ఇలాంటి నెట్ వర్త్ అంచనాలపై గతంలో నాగార్జున స్వయంగా స్పందించిన సందర్భాలు ఉన్న విషయం అందరికీ తెలిసిందే.ఫోర్బ్స్ వంటి సంస్థలు ఇంతకుముందు విడుదల చేసిన సంపద జాబితాలపై నాగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సెలబ్రిటీల ఆస్తులపై వచ్చే లెక్కలు పూర్తిగా నిజమైనవి కావని, చాలా అంశాలు బయటకు రాకపోవడం వల్ల ఇవి కేవలం అంచనాలుగానే ఉంటాయని వ్యాఖ్యానించారు. ఈ లెక్కలు తప్పుదోవ పట్టించే అవకాశం ఉందని అప్పట్లో అన్నారు.ఇప్పుడు అదే నాగార్జున దేశంలో రెండవ అత్యంత ధనవంతుడైన నటుడిగా నిలవడం ఆసక్తికరంగా మారింది. కొందరు ఆ గణాంకాలు నిజమే కావచ్చని భావిస్తుంటే, మరికొందరు ఇవి ఊహాగానాలేనని అంటున్నారు. యాక్టింగ్ తో పాటు వ్యాపారాలు, నిర్మాణ సంస్థలు, రియల్ ఎస్టేట్ పెట్టుబడులే నాగార్జున సంపదకు కారణమని చెబుతున్నారు. మరి ఇప్పుడు కూడా నాగ్ రెస్పాండ్ అవుతారేమో చూడాలి.

# అభిమానులు ఊహించని ఓ అద్భుతమే ఇది!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'జనసేన' అనే రాజకీయ పార్టీ స్థాపించిన తర్వాత అభిమానుల్లో సంతోషంతో పాటు నైరాశ్యం కూడా కనిపించింది. పవన్ రాజకీయాల్లోకి వెళ్లిపోతే వెండి తెరపై దేవుడుని చూసుకునే అవకాశం కలగదని ఎంతో మదన పడ్డారు. ప్రజల బాగుకోరే గొప్ప మనసు, వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి కేవలం సినిమాలకే పరిమితమైతే? అతడు కలలు గన్న స్వరాజ్యం ఏమైపోవాలి? అని మనసుకు సర్దిచెప్పుకున్నా సినిమాలు చేయరనే బాధ మాత్రం ప్రతీ అభిమాని గుండె నిండా కనిపించింది. రాజకీయ ప్రసంగాల్లోనే పవన్ కనిపిస్తారని...అక్కడ చూసుకుని మురిసి పోవడం తప్ప మ్యాకప్ వేసుకోవడం సాధ్యం కాదని చాలా మంది అభిమానులు ఓ నిర్ణయానికి వచ్చేసారు.కానీ పూర్తి చేయాల్సిన సినిమాల కారణంగా పవన్ పార్టీ స్థాపన వెంటనే సినిమాలకు దూరం కాలేదు. సినిమాలు చేస్తూనే పార్టీని ముందుకు నడిపించుకుంటూ వచ్చారు. రాజకీయంలో ఎలాంటి గురువు లేకపోవడంతో? అన్ని తానై నేర్చుకున్నారు. ఎన్నో ఎదురు దెబ్బలు తిన్నారు. చివరకు తన సిద్ధాంతాలను సైతం వదిలేసి సరికొత్త పంథాలో రాజకీయం చేయడం ప్రారంభించారు. ప్రస్తుతం పవన్ అనుసరిస్తోన్నది అదే సిద్ధాంతం. దీనిలో భాగంగానే టీడీపీ, జనసేన పార్టీలో కలిసి పని చేస్తున్నారు. అయితే పవన్ సినిమా ప్రయాణం మాత్రం అభిమానులు ఎంత మాత్రం ఊహించని విధంగానే సాగుతుంది? అన్నది అంతే వాస్తవం.ఇప్పుడు సినిమాలపై పవన్ ఆసక్తి మరింత రెట్టింపు అయింది. ఇలా జరుగుతుంది? అని అభిమానులెవరూ ఊహించలేదు. క్రమ క్రమంగా సినిమాలు తగ్గించుకుంటూ వస్తారనుకుంటే? అదే సినిమాల సంఖ్యను అంతకంతకు పెంచుకుంటూ వెళ్తున్నారు. మరో 15 ఏళ్ల పాటు టీడీపీతో కలిసి పని చేస్తాను? అన్న ప్రకటనతో పవన్ రాజకీయ ప్రయాణం ఇప్పట్లో సోలోగా ఉండదని తేలిపోయింది. అంటే మరో 15 ఏళ్ల పాటు పవన్ ఎంచక్కా సినిమాలు చేసుకునే అవకాశం ఉన్నట్లే. అందుకు తగ్గ ప్రణాళిక సిద్ధం చేసుకునే పవన్ ముందుకెళ్తున్నారు.పవన్ ఎమ్మెల్యేగా గెలిచాక, డిప్యూటీ ముఖ్యమంత్రి అయ్యాక ఈ దశలో ఇలా జరుగుతుందని అభిమానుల ఊహకి కూడా రాలేదు. ఏ క్షణమైనా సినిమాలకు రిటైర్మెంట్ ప్రకటిస్తారు? అనే ఆలోచన తప్ప సినిమాల లైనప్ పెరుగు తుందని మాత్రం ఊహించలేదు. పవన్ పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకూ సన్నివేశం మొత్తం ఇలాగే ఉంది. ఆ రకంగా పవన్ సినిమా అభిమానులంతా ఎంతో సంతోషంగా ఉన్నారు. అభిమానుల్లో కూడా పవన్ రాజకీయ భవిష్యత్ గురించి కూడా పెద్దగా చర్చ జరుగుతున్నట్లు కనిపించలేదు. పవన్ అదేశాల మేరకు అంతా నడుచుకుంటున్నారు.